ఆంధ్ర సచిత్ర వారపత్రిక
—: చందా రేటు :—
విడి ప్రతి ... రూ. 0-30 న్యా.
6 నెలల చందా ... ,, 7-80 న్యా.
సంవత్సరం చందా ... ,, 15-60 న్యా.
భారతి
విడి ప్రతి ... రూ. 1 00
6 నెలల చందా ... ,, 6 00
సంవత్సరం చందా ... ,, 12 00

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 132

బుధవారం 12-8-1964 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
* సిద్ధమకరధ్వజ *
తక్షణము ఎక్కువ బలము ఇచ్చుటకు మరియు ఆయుర్వృద్ధికు ఉపయోగపడును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
18/1 & 19, లోయర్ చిత్పూర్ రోడ్.
కలకత్తా - 1.

భద్రతామండలి ఆదేశాన్ని పాటించేందుకు టర్కీ సైప్రస్‌ల సమ్మతి

అధ్యక్షుడు సీల్ సెన్‌కు మకారియోస్ ఇస్మెట్ ఇనోనూల వర్తమానం

దీవిలో యుద్ధసంక్షోభం సమసిపోయే సూచనలు: శాంతిపరిరక్షణకు శాయశక్తులా కృషి: థాంట్ హామీ

ఆర్చిబిషప్ మకారియోస్.

సమితికార్యాలయం, ఆగస్టు 11 :

పోరు విరమించవలెనని భద్రతామండలి చేసిన ఉత్తరువును పాటించుతామని టర్కీ సైప్రస్ ప్రపంచ రాజ్యసమితికి తెలియజేశాయి. దీనితో సైప్రస్ సంక్షోభం సమసిపోయే సూచనలు కనిపిస్తున్నాయి.

టర్కీ పెట్టినషరతు ఏమో ఆ ప్రభుత్వం ప్రతినిధి ఒకరు వివరించారు. గ్రీక్ సైప్రియట్లు గనుక తిరిగి దాడులు మొదలుపెట్టే పక్షంలో టర్కీ సైనిక చర్యలు-విమాన దాడులు-సాగిస్తుం దన్నారు.

టర్కీ ప్రధాని సమితికి పంపిన కేబుల్‌లో సైప్రస్‌లో సమితిబలం తన విధ్యుక్తధర్మాన్ని సరిగ్గా నిర్వహించలేక పోయిందని, పూర్తిగా అనమర్థం అయిపోయిందని ఆరోపించారు.

"మాన్‌సొరా, కోక్కినా ప్రాంతాలపై టర్కీ విమానదాడులు వెంటనే నిల్పుదల చేయబడుతున్నాయి. కాని టర్కీ అప్రమత్తంగా వుంటుంది" అన్నారు.

సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్ భద్రతామండలి అధ్యక్షుడు సివర్ట్ సీల్‌సన్‌కూ, సమితి ప్రధానకార్యదర్శి ఉథాంట్‌కూ పంపిన సందేశాలలో 'పారు విరమించవలెనన్న భద్రతామండలి కోరికను మామటుకు మేము పాటిస్తాము' అని తెలిపారు.

టర్కీ ప్రధాని ఇస్మెట్ ఇనోనూ శ్రీ సీల్‌సన్‌కు ఇట్లా తెలియజేశారు: వాయవ్యసైప్రస్‌లోని మన్సోరా, కొక్కినాలపై టర్కీ విమానదాడులు వెంటనే ఆగిపోతాయి. కాని సైప్రస్‌లో పూర్తి ప్రశాంతత ఏర్పడేవరకూ టర్కీ 'నిరంతర జాగరూకతతో' వుంటుంది.

థాంట్ శ్రద్ధ

సైప్రస్ అంతటా నిర్మాణాత్మకమైన, శాంతి రక్షణ ఏర్పాట్లకు తాము సకల ప్రయత్నాలూ చేస్తారని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ రాత్రి అన్నారు.

ఈక్వెడార్‌కు చెందిన సెనెటర్‌గాలో స్పాజాని లమ ప్రత్యేక ప్రతినిధిగా సైప్రస్‌కు తిరిగి పంపుతున్నట్లు కూడా చెప్పారు.

గత వారాంతంలో జరిగిన టర్కీ విమాన దాడుల గురించీ, దరిమిలా సంఘటనల గురించీ సైప్రస్‌లోని సమితి బలగాలు పంపిన నివేదికను దేనినీ తాము భద్రతామండలికి సమర్పించలేదనటం లేదనీ: ఇప్పుడు కావలసింది ముందు చూపుగాని, వెనకచూపు కాదనీ, ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా నివేదిక సమర్పణవల్ల ప్రయోజనం వుంటుందని తాము భావించటం లేదనీ శ్రీ థాంట్ అన్నారు.

పోతే, టర్కీ విమానాలు నిన్న ప్రొద్దున మళ్లీ వాయవ్య సైప్రస్‌లోని పోలీస్ గ్రామం పై దాడిచేసినవనీ, 10 మంది గాయపడ్డారనీ ఈ కొత్త పరిణామాన్ని చర్చించేందుకు భద్రతామండలి సమావేశం కావాలనీ సైప్రస్ ప్రతినిధి జెనాన్ రోస్పిడెస్ కోరారు. ఆయన శ్రీ థాంట్ ను కూడా కలుసుకొని మాట్లాడారు.

వారి చర్చలగురించి ఏమీ తెలియలేదు. మండలి సభ్యులు మళ్లీ సమావేశం అంత అవసరం కాదనే అభిప్రాయంతో వున్నట్లు కనిపిస్తోంది. సైప్రస్‌లో పరిస్థితి మరీ అధ్వాన్నంగా మారినట్లు కనిపిస్తే తప్ప మండలి మళ్లీ సమావేశం కాకపోవచ్చు.

టర్కీ విమానాలదాడి ఒక అపోహవల్ల

(5 వ పేజీ చూడుడు)

కాంగ్రెస్ తీర్మానంపై జాన్సన్ సంతకం

వాషింగ్టన్, ఆగస్టు 11; ఉత్తర విదుర్నాం వ్యవహారం సందర్భంగా అమెరికా కాంగ్రెస్ ఆమోదించిన తీర్మానంపై అధ్యక్షుడు శ్రీ జాన్‌సన్ సంతకం చేశారు.

ఇందులో అమెరికా వైఖరి ఏమిటో స్పష్టంగా పేర్కొనబడింది. మరుసటిరోజు ఆయాత్ర సాగించినా, అమెరికా ఎదురుచూస్తుంటుంది, ఆగ్నేయ ఆసియాలో సహాయం అర్థించినవారికి అమెరికా సహాయంచేస్తుంది. అని శ్రీ జాన్‌సన్ అన్నారు.

ప్రమాదభరితమైన ఆహారపరిస్థితి

ప్రభుత్వం తీవ్రచర్యలు తీసుకోవలసిన ఆవశ్యకత : జనసంఘం అధ్యక్షుని హెచ్చరిక

గ్వాలియర్, ఆగస్టు 11 : దేశంలో ఆహారపరిస్థితి ఇప్పటివలెనే వుండేటట్లయితే కొట్లాటలు, దొంగతనాలు, శాంతిభద్రతలు భగ్నం కావడం సంభవిస్తాయనీ కాబట్టి ప్రజలకు ఆహారధాన్యాలు చవకగా లభింపజేయటానికి ప్రభుత్వం తీవ్రచర్యలు తీసుకోవాలనీ భారతీయ జనసంఘం అధ్యక్షుడు దేవీప్రసాద్ ఘోష్ అన్నారు.

జనసంఘం వార్షిక మహాసభలో అధ్యక్షోపన్యాసం చేస్తూ శ్రీ ఘోష్ అధికారం చేపట్టియున్న కాంగ్రెస్ పక్షం పెద్ద పెద్ద వ్యాపారస్థులతో, దొంగ వ్యాపారం చేసేవారితో 'కుమ్మక్కు' అవుతోందని ఆరోపించారు.

అవినీతి నిర్మూలనానికి సదాచార సమితుల ఏర్పాటు మొదలైన అరకొర పనులు చేసి రాబడి, ప్రస్తుతపు ఫర్మిట్-కోటా-లైసెన్సు పద్ధతి పోయి, చక్కని పథకాలతో పటిష్ఠమైన ఆర్థిక వ్యవస్థను నిర్మించటం జరగాలనీ ఆయన అన్నారు. అధికారుల దుర్మార్గులు, లోటు బడ్జెట్లు, పెద్దతరలు పెరుగుతోన్న కారణమనీ, ప్రభుత్వ వ్యాపారం, దాతీయీకరణం మొదలైనవాటివల్ల లాభం ఏమీ వుండదని అన్నారు.

తొల్దాత శ్రీ ఘోష్ జవహర్‌లాల్ నెహ్రూకు జోహారులర్పిస్తూ, ఆయన అస్తమయంతో, ప్రపంచరంగంనుంచి ఒక మహావ్యక్తి, రాజనీతిజ్ఞుడు, నిష్క్రమించాడని, అందుచేతనే ప్రపంచ నాయకులంతా చింతించారని అన్నారు.

భారత ప్రభుత్వం చైనా పాకిస్తాన్‌ల పట్ల "తృప్తిపరచే విధానాన్ని" విడనాడాలని, విదేశ విధానాన్ని వాస్తవిక దృక్పథంతో రూపొందించి ప్రపంచంలో దేశానికి ప్రతిష్ఠ చేకూర్చాలని శ్రీ ఘోష్ అన్నారు. శ్రీయుతులు సి. రాజగోపాలాచారి, జైప్రకాశ్ నారాయణ కాశ్మీర్, నాగభూమి భవిష్యత్తు గురించి చేస్తున్న ప్రసంగాలను సూచనిలమా శ్రీ ఘోష్ తీవ్రంగా విరసించారు.

ముఖ్యమంత్రులతో శ్రీ నందా చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : మైసూరు, మహారాష్ట్రలమధ్యవున్న సరిహద్దు తగాదాను పరిష్కరించేమిత్తం ఒక మార్గాన్ని అన్వేషించటానికిగాను దేశీయాంగమంత్రి శ్రీ నందా ఉభయరాష్ట్రాల ముఖ్యమంత్రులతోను దాదాపు 8 గంటలకుపైగా సుదీర్ఘంగా జరిపారు.

ఆ అనంతరం పత్రికా నివేదికలో మాట్లాడుతూ "ఇప్పుడు ఉభయులు బరిలో అభిప్రాయాలను ఒకరు, ఈ సమస్యకు సంబంధించిన అనేక విషయాలపై అర్థం చేసుకోగల్గాలు" అని శ్రీ నందా విశదంచేశారు.

మలేసియా విమానం: పాక్ ఫైటర్ అవరోధం

రావల్పిండి, ఆగస్టు 11 : భారతీయుడు కుమార్ మండల్ నడుపుతున్న మలేషియా విమానం ఒకదానిని నిన్న పాకిస్తాన్ విమానబలం తాలూకు ఫైటర్ విమానం అడ్డగించి ఆ విమానాన్ని తప్పనిసరిగా లాహోరు విమానాశ్రయంలో దిగేట్లు చేసిందని పెషావర్‌నుండి వార్త వచ్చింది.

ఈ విమానం సైనిక విమానమే మో వెంటనే తెలియరాలేదు, అయితే అది ఏదో ఒక మలేషియాసంస్థకు సంబంధించిన పౌర విమానమని భావించబడుతున్నది.

మలేషియా విమానం రండబోర్ (అస్థనిస్తాన్)నుండి ఢిల్లీకివెళ్తూ ఉండెను. పాకిస్తాన్ అంతరిక్ష సరిహద్దుమీదుగా ప్రయాణం చేయటానికి ఈ విమానం ఫ్లైట్ అనుమతిని తీసుకోలేదని తెల్పబడింది.

దర్యాప్తు లక్షం ఫ్లైట్‌ను నిమానాన్ని లాహోరులో నిలిపివుంచారు. ప్రభుత్వం దర్యాప్తుకు ఉత్తర్వులిచ్చింది.

పరిశీలన కంట్రోలుసంస్థ రేడియో ద్వారా ఫ్లైట్‌లో మాట్లాడగా నిది ప్రయత్నించండని కాని అవకతవకలుండి ఎటువంటి జవాబు రాలేదని వార్త తెల్పుతున్నది. అప్పుడు ఫైటర్‌ను నిమానాన్ని అడ్డగించవలసిందిగా పంపారు.

మలేషియా సంస్థ విమానాన్ని పాక్ ఫైటర్ అడ్డగించి, దానిని లాహోరు విమానాశ్రయంలో దింపిందని పెషావరులో అధికారికంగా ప్రకటింపబడింది.

హైకమీషన్ వ్యాఖ్య

పాక్ విమానబలం ప్రకటించినట్టుగా ఈ విమానం ఒక మలేషియా సంస్థది. అవునో, కాదో ధృవపరచలేమని కరాచీలోని మలేషియా హైకమీషను నేడు ప్రకటించింది. కౌలాలంపూర్‌ను వాకబు చేసి కనుక్కున్నామని. విమానం ప్రయివేటు వ్యక్తులెవరో అద్దెకు తీసుకున్న, లండన్‌నుండి క్వాలాలంపూర్‌కు వెళ్తున్న, ప్రత్యేక విమానమేమో ఖచ్చితం కాలేదని హైకమీషన్ అధికారిఒకరు తెల్పారు.

మలేషియా వ్యాఖ్యానం

పాకిస్తాని ఫైటర్లు 'మలేషియా సంస్థ' విమానం ఒకదానిని అడ్డగించి, దానినిలాహోరు విమానాశ్రయంలో దింపాయంటూ కరాచీనుండి వచ్చిన వార్తల గురించి తమకేమీ తెలియదని నేడు క్వాలాలంపూర్‌లో మలేషియా ప్రభుత్వం ప్రతినిధి తెల్పారు. విదేశాంగశాఖ, రాయల్ మలేషియన్ విమానబలం, మలేషియన్ ఎయిర్‌లైన్ అధికారులు తమకీ విషయం ఏమీ తెలియదని, వాకబు చేస్తున్నామని చెప్పారు.

ప్రయివేటుసంస్థ 'మలేషియా ఎయిర్ ఛార్టర్' అధికారికూడా తనకీసంగతి తెలియదని అయితే ఆ ప్రాంతంలో తమ విమానం ఒకటి ఉన్నదని చెప్పారు.



ఆహారసమస్యపై ఆందోళనసహించేదిలేదు

—నందా హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 11.

దేశీయాంగమంత్రి శ్రీ నందా నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ ఆహారసమస్యపై ఆందోళన సాగించడానికి రాజకీయపక్షాలు చేస్తున్న సన్నాహాలను గూర్చి ప్రస్తావించి "సంఘ వ్యతిరేకశక్తులు అభివృద్ధి చెందకుండా చూడ్డానికి భారత ప్రభుత్వం కృతనిశ్చయం అయివుంది" అని ఖచ్చితంగా ఉద్ఘాటించినట్లు తెలుస్తున్నది.

"దేశంలో శాంతి భద్రతలను కాపాడటం ప్రభుత్వం ప్రథమ కర్తవ్యం. ప్రభుత్వం ఆ కర్తవ్యాన్ని పరిపాలించి తీరుతుంది." అని గూడా శ్రీ నందా విశదం చేశారు.

దేశంలో కొన్ని రాజకీయపక్షాలు ఆహార పరిస్థితిని తమ స్వార్థంకోసం వాడుకుందామని పెట్టుకున్నట్లు తోస్తున్నదని కూడా శ్రీ నందా అన్నారు.

నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం 2½ గంటలపాటు జరిగింది. ఈ సందర్భంలో ఆహార సమస్యను గూర్చేగాక, అవినీతి సమస్య మొదలైన సమస్యలను గూర్చి గూడా చర్చ జరిగింది. దాదాపు 40 మంది సభ్యులు దాకా ఈసభకు హాజరైనారు. చాలామంది ఈ ఆందోళనగురించి ప్రస్తావించి, ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి రాజకీయపక్షాలు ఈ పరిస్థితిని ఉపయోగించు కోవాలని యత్నించాయని, అందుకొనం లపార్టీలు చేయవలసిందంతా చేశాయని, కాని విఫలమైనాయని శ్రీ నందా వివరించారు.

"ప్రజలలో అధికసంఖ్యాకులు ప్రభుత్వం వైపున వున్నారు. అహ్మదాబాదులో పరిస్థితిని అదుపులో వుంచడానికి పోలీసులు బ్రహ్మాండంగా పనిచేశారు" అన్నారు.

కమ్యూనిస్టులలో అతివాద మితవాద వర్గాలు కొడింటనిగురించి కాంగ్రెసువాదులు జాగ్రత్తగా మెలగాలి, ఈ రెండువర్గాల కమ్యూనిస్టులు ప్రభుత్వానికి ప్రమాదాన్ని తెచ్చిపెట్టాలనుకునే వాళ్లేనని, కాబట్టి వీరిని ఒకరంటిలో కవిపెడుతూ మెలగడం అవసరమని శ్రీ నందా హెచ్చరించారు.

"ఈ రెండువర్గాల కమ్యూనిస్టులు ఆందోళనలు చెయ్యాలనుకునేవాళ్లే, ప్రభుత్వానికి కష్టాలు తెచ్చిపెట్టాలనుకుంటేశారు" అని విశదంచేశారు.

దేశంలో ధరలు పెరుగుతున్నాయంటే, అందుకు జనుకు రాకుండవుంటున్న దొంగ డబ్బు, చీకటిబజారుడబ్బు పెద్ద కారణాలుగా శ్రీ నందా పేర్కొన్నారు.

జరిగిన చర్చలో పాల్గొన్నారు.

గురువారంనాడు శ్రీ నందా తిరిగి నీతిని కలుసుకుంటారు.

ఇవ్వాళ్ల జరిగిన సమావేశంలో శ్రీ నందా అనీతి నిరోధాన్ని గూర్చి గూడా మాట్లాడారు అందు నిమిత్తం తీసుకుంటున్న చర్యలను గూర్చి వివరించారు. మంత్రులుమీద అవినీతి ఆరోపణలువస్తే వాటిని గూర్చి వెంటనే పరిశీలించడం అవసరమని, అట్లుగాక ఆ ఆరోపణలను అట్లా నానిస్తే కాంగ్రెస్‌కు చెడ్డపేరు జరిగిపోవడమేగాక, సంస్థకు పేరు పాడైపోతుందన్నారు.

సంలానం సంఘం సిఫార్సులను ప్రభుత్వం చాలావరకు ఆమోదించిందని, అయితే అందులో కొద్దిమార్పులు జరిగాయని ఈ వ్యవహారంలో ప్రభుత్వం ఏమిచేసింది పార్లమెంటుకు వచ్చే సమావేశంలో నివేదించబడుతుందని శ్రీనందా తెలియజేశారు.

రాజకీయ ఉద్యమాలలోను, ఆందోళనలోను ప్రభుత్వోద్యోగులు సంబంధం పెట్టుకుంటూ వుండటాన్ని శ్రీ నందా విమర్శించారు. అటువంటివని ఉద్యోగులకు తగదన్నారు ఈ నడ్డతిని ఇట్లా కొనసాగనిస్తే దేశంలో స్థిరత్వానికి ప్రమాదం సంఘటిల్లుతుందన్నారు.

అహ్మదాబాదులో ఆహార పరిస్థితిపై

గోదావరిపై బరాజ్

హైదరాబాద్, ఆగస్టు 11 : "గోదావరి బరాజ్ విషయంలోవచ్చే వేసవిలో ఒక నిర్ణయం తీసుకుంటాం. ఈ వేసవిలో ఒక భాగములో పునాదుల అడుగు ఖయుతకు అగుపించింది. అక్కడ ఇసుపకడ్డీలను పదిఅడుగుల లోతు ఆసరాగా వేయించాము. అందువల్ల ఈ ఏడాదికి ఫరవాలేదు" అని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఇవాళ పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

మంత్రి ఇంకా ఇలా అన్నారు: 'గోదావరి బరాజ్ విషయమై మేము ఎంతో ఆసక్తితో వున్నాం, అది చేసితీరాలి, రాజమహేంద్రవరం పెద్ద గోదావరిపై రోడ్డు కమ్ రైలుతెలు విషయంలో కేంద్ర అర్థమంత్రితోనేగాక, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్‌తోగూడా దాని అవసరాన్ని చెప్పాను, అది చేద్దామని వారు అన్నారని ఈ విషయమై విరళనప్రతాలు తగవని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

సమస్యల పరిష్కారానికి అకుంఠిత దీక్షతో కృషి

జిల్లాకాంగ్రెసు అధ్యక్ష, కార్యదర్శుల సమావేశంలో తిమ్మారెడ్డి ఉద్బోధ

హైదరాబాదు, ఆగస్టు 11 : రాష్ట్రంలో కాంగ్రెసు సంస్థను పటిష్టంచేసి, ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెసు కార్యకర్తలు దీక్షతో కృషిచేయవలసిన ఆవశ్యకతను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి నేడు నొక్కివక్కాణించారు.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయంలో నేటి ఉదయం జిల్లా కాంగ్రెసు అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం ప్రారంభమైంది. ప్రదేశ్ కాంగ్రెస అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డితో సహా రాష్ట్ర మంత్రులు కూడా సమావేశానికి హాజరైనారు.

సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ తిమ్మారెడ్డి రెండేళ్లక్రితం కాంగ్రెసు సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో అభిప్రాయభేదాలవల్ల, పరస్పరద్వేషాలవల్ల బలహీనపడిపోయిందని, కాని నేడు ఆ పరిస్థితిపోయి సంస్థలో చక్కని ఐక్యత నెలకొని ఉన్నదని అన్నారు. ఈ ఐక్యతను మరింత సుదృఢం తీసుకుపోవలసిన బాధ్యత రాష్ట్ర నాయకులపైనే గాక, జిల్లాల్లోని కాంగ్రెసు కార్యకర్తలపైన కూడా ఎంతగానో ఉన్నదని అయన అన్నారు.

శ్రీ తిమ్మారెడ్డి ఇంకా యిలా అన్నారు: "వివిధ సమస్యల పరిష్కార విషయంలో మనం దృఢదృష్టిలో పాటించవలసి. ఏపో ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెసు మంత్రులు చేస్తున్న కృషివల్లనే అన్ని తీపిఫలాయనే భావాన్ని మనం విడనాడాలి. భవిష్యత్తు కాంగ్రెసు సంస్థ కేవలం 'పరిపాలనా సంస్థ' గా ఉన్నదీ ఈ పరిస్థితిరావాలి. మనం సంస్థను నిర్మాణ సంస్థగా రూపొందించాలి, అందుకు మనం వివిధ ప్రభాసంస్థలను స్థాపించి ప్రజా సమస్యల పరిష్కారాని పూనుకోవాలి. ప్రభుత్వాధినేతలు సక్రమ పరిపాలనా నిర్వహణ చేయాలంటే జిల్లాలలో, తాలూకాలలో ఉన్న కాంగ్రెసు కార్యకర్తలు వారికి అన్నివిధాలా అండదండలు చేయాల్సి."

గ్రామ పంచాయతీలు, సమితులు పరిషత్తులలో ఉన్న కాంగ్రెసువాదులు నిర్వహించవలసిన బాధ్యతలగురించి అయన ప్రస్తావించారు. ఈ సంస్థలు అన్నిటిమధ్య చక్కని సమన్వయం ఉండవలసిన అవశ్యకతను అయన నొక్కి వక్కాణించారు.

రైతు, వ్యవసాయ కూలీ, యువజన, విద్యార్థి ఉపాధ్యాయ మహిళారంగాలన్నిటిలోను కాంగ్రెసు కార్యకర్తలు అయాసంఘాలు స్థాపించి కృషిచెయ్యాలనిఅయన సూచించారు. యువకాంగ్రెసు కార్యకర్తలకు అధ్యయన శిబిరాలు, సీనియర్ కాంగ్రెసు కార్యకర్తలకు రిఫ్రెషరు తరగతులను నడపాలని శ్రీ తిమ్మారెడ్డి సూచించారు.

సి. పి. సి. అధ్యక్షుని ప్రసంగానంతరం సమావేశంలో చర్య ప్రారంభమైంది. ముఖ్యమంత్రితో సహా పలువురు నాయకులు, జిల్లాల ప్రతినిధులు చర్చలో పాల్గొన్నారు. చర్చ రేపుకూడ జరుగుతుందని తెలిసింది.

సంతృప్తిని పొందుతారు
అత్యుత్తమ పరిమళం
పనామా
Panama
20
CIGARETTES
Specially blended for a cool and pleasant smoke from selected Virginia Tobacco leaves.
▶ మేలైన వర్జీనియా పొగాకులు
▶ సరియైన పాళ్ళలో సమ్మేళనము
▶ సంపూర్ణ తాజాతనం
GTC GOLDEN TOBACCO COMPANY PRIVATE LTD.
ప్రత్యేకతలతో చేయువారు :
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి - 56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ
GT. (P) 632.TL Greens' Advtg.

నేషనల్ ట్రాన్సిస్టర్
రూ. 68/- మాత్రమే !

అన్ని ట్రాన్సిస్టర్లు జపాన్‌లో తయారు కాబడినవి. స్థానికంగా ప్రపంచప్రమాణాలనిని నేట్టినన్నును. శుద్ధమైన రిసెప్షన్. 2 బ్యాండ్ గ్యారంటీ కలదు. పెద్ద నేడియోలో ధ్వనించును. మరియు నడుస్తూ కూడా వినుటకు వీలుగా హెడ్డు స్ట్రాపులో పంపబడును. వినుటకు పూర్తి స్థితిలో పంపబడును. మీ ఆర్డరు నేడే ఇంగ్లీషులో పంపండి.
VERMA & CO., (A.P.M), Post Box No. 1222, Delhi-6

వర్గప్రకటనలు

FOR SALE

Ruston 6XHR Engines two in top conditions for immediate sale due to availability of Electricity. N. Mehta & Co., Shukravar, Poona-2.

ఇంటి స్థలము అమ్మకము

ఉత్తర తిరుపతిలో, లోగడ రెడ్డి అండ్ రెడ్డి కంపెనీకి చెంది, తిరుపతి రోడ్ సందున్న 8రి అ॥ × 129అ॥ం ఇంటి నివేశన స్థలం నిక్రయించబడును. వివరములకు: డాక్టర్ పి.ముత్యాల రెడ్డిగుంట వారికి వ్రాయండి.

ఆగ్నేయ రైల్వే

టెండరు నోటీసు

తాయుపూరు సెక్షనులో 3 ఆర్ మైలు నుండి హరిశంకర్ రోడ్ (మిరపోయించి) వరకు ఒక్కొక్కటి సుమారు రు 50,000/- వరకు విలువ గల కొత్త పనులు, చేర్పు పనులు, మార్పుల పనులు, నురామతు పనులు, మెయింటెనెన్సు పనులు తేదీ 30-6-1965 వరకుల కాలములో చేయుటకు అనుభవపరులైన కంట్రాక్టర్లనుండి సీలు చేసిన టెండర్లు కోరబడుచున్నవి ఎన్నెస్టు సొమ్ము రు. 2400/- టెండర్లు ఈ క్రింది సంతకముదారుని ఆఫీసులో తేదీ 25-8-64 మధ్యాహ్నము 3 గంటలవరకు అందుకొనబడి, అటుపైన వెంటనే బహిరంగముగా తెరువబడును. టెండరు ఫారములు, మరియు ఇతర వివరములు, (ఇతరులకు మార్చరానివి) 10-8-64 తేదీ నుండి ఈ క్రింది సంతకముదారు ఆఫీసులో పెట్టు బడతాయి రు. 5/- (తిరుగు జమ రాని మొత్తము) చెల్లించి పొందవచ్చును. టెండర్లు తెరువు నాడు టెండరు ఫారములు జారీ చేయబడవు.

డివిజనల్ సూపరింటెండెంటు.
(ఇంజనీరింగ్) వాల్తేరు.

'బాహోలా' బ్రాండ్
"ఆల్పాబెక్స్"

విటమిన్ 'బి' కాంప్లెక్సు తో కూడిన హోమియోపతిక్ ఆల్పాల్పాటానిక్ ఆరోగ్యాభివృద్ధికీ, అన్ని నీరసస్థితులలోనూ అత్యుత్తమమైన టానిక్.
Sole Distributors:
INDIAN INSTITUTE OF HOMOEOPATHS,
6, Stringers Street, MADRAS-1
Telephone : 23650.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

తేది 1-10-1964 లగాయతు ఒక సంవత్సరము వరకును, ప్రభుత్వము వారిచే అమరకమని భావింపబడియెడల తదుపరి మరి యొక సంవత్సరము వరకు రాష్ట్రములో గల పూర్వ ఆంధ్ర ప్రాంతములో గల పురపాలక సంఘములకు వలయు ఫారములు కాంట్రాక్టు డాక్యుమెంటు షరతులు (వరారు) అచ్చువేసి సప్లయి చేయుటకు సీలు చేసిన టెండర్లు 1-9-64 తేది సాయంకాలము 4 గంటల లోపు వరకు ఈ క్రింద సంతకము చేసినవారికి చేరేలాగున పంపవలయును. టెండర్లు ఈ క్రింద సంతకము చేసినవారిచే గాని లేక వారిచే అనుమతి పొందిన ఆఫీసరుచే గాని పైన చెప్పబడిన తారీఖున సాయంత్రము 4 గంటలకు తెరువబడును.

2. ప్రతి టెండరులోను టెండరుదారు ధరావత్తుకుగాను రు. 250/-లకు (రెండు వందల యాభై రూపాయలకు) ప్రెజరీ రసీదు గాని లేక స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియా రసీదు గాని లేక స్టేటు బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ రసీదు గాని జతపరచి పంపవలయును. అలాగులేని టెండర్లు స్వీకరింపబడవు.

3. కాంట్రాక్టు డాక్యుమెంట్లున్నూ, అచ్చు వేయవలసిన నమూనా ఫారములు, పుస్తకములున్నూ ఈ క్రింద సంతకము చేసిన వారి కార్యాలయములో 10-30 గంటల నుండి 5 గంటలవరకు పని చేయు దినములలో ఏరోజైన చూడవచ్చును.

4. టెండరుదారు ఫారముల పుస్తకమైన యెడల ప్రతియొక్క పుస్తకమునకున్నూ విడి ఫారములైన ప్రతి వంద ఫారములకున్నూ ప్రత్యేకముగా టెండరు ఫారములో పేర్కొనిన ఒక ఫారమునకున్నూ రేట్లు ఇవ్వవలయును. సదరు రేట్లు ఫారముల పుస్తకములను కుట్టుట, బైండింగుచేయుట మొదలుగాగల అన్ని వార్జీలతో కలసియుండవలయును. ప్రారంభములోగాని, తరువాతగాని ఫారములోని విషయములను పెట్టుచేసి నిర్వయించుటకు గాని లేక పురపాలక సంఘములకు ఇండెంటు ఫారములు సప్లయిచేయుటకుగాని అదనపు రేట్లు కోరరాదు. ప్యాకింగుచేసి పంపుటకు అగు చార్జీలు ప్రత్యేకముగా నుదహరింపవలయును.

5. టెండర్లు సంగీకరించు, లేక త్రోసివేయు అధికారము ప్రభుత్వ ఆరోగ్య, గృహ, పురపాలక పరిపాలనాశాఖవారి యందుండును. టెండర్లు అంగీకరింపబడినట్లు నోటీసు యిచ్చిన వారము రోజులలోపల అంగీకరింపబడిన టెండరుదారు కాంట్రాక్టు నిబంధనలను సత్వరముగా జరుపుటకు అర్హత వేడుబడిన రూ. 1500 (వెయ్యైదు వందల రూపాయలు మాత్రం) విలువగల గవర్నమెంటు ప్రామిసరీ నోట్లను సెక్యూరిటీ క్రింద డిపాజిట్టుచేసి అమరమగు కాంట్రాక్టు అగ్రిమెంట్లు వ్రాసి యివ్వవలయును. తరువాత వెంటనే సదరు ఫారములను అచ్చువేయించి పురపాలక సంఘములకు పంపే యిండెంట్ల ప్రకారము సప్లయిచేయుటకు తగు ఏర్పాట్లు చేయవలయును.

6. అంగీకరింపబడిన యేయొక్క టెండరు గాని అన్ని టెండర్లుగాని నిరాకరించుటకు తగిన కారణములు చెప్పబడవు.

ఎన్క్వైరీ ఆఫ్ లోకల్ ఫండ్ ఎక్కౌంట్స్,
3-6-200 హిమాయత్‌నగర్,
హైదరాబాదు-29.

యర్రగుంటపల్లి పంచాయితీ

వేలము ప్రకటన

యర్రగుంటపల్లి పంచాయితీ తాలూకు ఒంగోలు జాతిఆంబోతు ఎద్దును 25-8-64 తేదీ ఉదయం గం 8-00 లకు పంచాయితీ ఆఫీసువద్ద బహిరంగముగా వేలము వేయబడును. పాట షరతులు వగైరాలు ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును.

వెళ్లింపవలసిన డిపాజిట్టు రు. 100 లు

(సం) కాళ్లూరి రామకృష్ణారెడ్డి,
సర్పంచ్

గ్రామపంచాయితి, యర్రగుంట్లపల్లి పోస్టు, దింతలపూడి తాలూకా, (ప॥ గో॥ జిల్లా)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీ శాఖ, కరీంనగర్ తూర్పుడివిజన్

వేలము ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా కరీంనగర్ ఫారెస్టు డివిజను (తూర్పులోను)

టేకు ప్లాంటేషన్ కూపులు డివిజన్ అటవీ శాఖాధికారి కరీంనగరు (తూర్పు) కార్యాలయము వరంగల్లువద్ద తేది 21-8-64 ఉదయం 12-00 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును. అవసరమైనయెడల వేలం మరునటి దినమునకు పొడిగింపబడును. వేలములో పాడదలచుకొనిన గుత్తెదారులు వేలము షరతులు తదితర వివరములు అటవీశాఖాధికారి కార్యాలయమునుండి పొందవచ్చును.

ఏ. వి. ఆర్. జి. కృష్ణమూర్తి
డివిజనల్ అటవీశాఖాధికారి
కరీంనగర్ (తూర్పు) వరంగల్ స్టేషను.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

టెండరు నోటీసు

ఈ దిగువ తెలిసిన పనులకు ఒక్కొక్క పనికి వేర్వేరు కవర్లలో సీలువేసిన టెండరులు సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. ముషీరాబాదు, హైదరాబాదు వారిచే వారి కార్యాలయమునందు 4-9-1964 తేది మ॥ 3-00 గంటల వరకు పి. డబ్ల్యు, డి. హైవేస్, రైల్వే మరియు మునిసిపాలిటీలయందు రిజిస్టరయిన కంట్రాక్టర్లనుండి అందుకొనబడి, అదేరోజు మ॥ 3-30 గంటలకు తెరువబడును.

క్ర. సం.	పని పేరు	కంట్రాక్టు యొక్క తరహా	టెండరు షెడ్యూలు ఖరీదు	ధరావతు సొమ్ము	టెండరు షెడ్యూల్సు సప్లయి ప్రారంభమగు తేది
			రు.పైసలు	రు.	
1.	హైదరాబాదు, ముషీరాబాదు ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. రాష్ట్రర్స్ ఆవరణయందు డి. ఎస్. 8 వార్డు మోడిఫికేషను, వాచ్ అండ్ వార్డు రూము నిర్మాణం. ప్రస్తుతమున్న స్టోర్సు భవనమునకు మొదటి అంతస్తు నిర్మాణము.	K2	5-10	3854/-	16-8-64

రిజిస్టరుకాని కాంట్రాక్టర్లుకూడ టెండర్లు వేయవచ్చును. కాని వారికి పని యిచ్చుటకుముందు వారు తమ సాల్వెన్సీ సర్టిఫికేటు అనుభవము మరియు ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికేట్లను, దాఖలుపర్చి తమ పేర్లు రిజిస్టరు చేయించుకొనవలెను. టెండరు షెడ్యూల్సు కావలసినవారు ఒక్కొక్క పెట్టుకు రూ. 5-10 చెల్లించి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (టి), ఎ.పి.ఎస్.ఆర్.టి.సి., ముషీరాబాద్ వారినుండిగాని, సూపరింటెండింగ్ ఇంజనీరు, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి., ముషీరాబాదు, హైదరాబాదు వారినుండిగాని అన్ని పనిరోజులలోను పొందవచ్చును.

పై పనులకువెందిన డ్రాయింగుల పరిశీలనకై ఎగ్జిక్యూటివ్ యింజనీరు, (టి) ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. ముషీరాబాద్, మరియు సూపరింటెండింగ్ ఇంజనీరు, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి., ముషీరాబాదు, హైదరాబాదువారి కార్యాలయములలో, ఆఫీసు పనిరోజులలో, ఆఫీసు వేళలందు లభించును. ధరావత్తు సొమ్ము దాఖలు చేయబడని టెండర్లు తిరస్కరింపబడును. ధరావతు సొమ్ము రొక్కరూపమునగాని, లేదా బ్యాంకు డ్రాఫ్టుగాగాని, చీఫ్ ఎకౌంట్స్ ఆఫీసరు, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి., ముషీరాబాద్, హైదరాబాదువారి పేరున జమకట్టవలెను. చెక్కులు అంగీకరింపబడవు.

హైదరాబాదు
31-7-'64

(సం) సూపరింటెండింగ్ ఇంజనీరు.
CP-APSRTC-8

సిండికేట్ బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు : మనిపాల్ (సౌత్ కెనరా)

బ్రాంచి : తాడిపత్రి.

ఈ క్రింద తెలియవరచబడిన వారు సిండికేటు బ్యాంకునుండి ఆభరణముల తాకట్టుపై అప్పు తీసుకొని వున్నారు. సదరు అప్పు తీసుకొనిన తేదీనుండి వడ్డీ మొదలయిన యితర ఖర్చులతో సహా పూర్తిగా రావలసిన మొత్తము చెల్లించవలెనని రిజిస్టరు నోటీసు యిచ్చినను చెల్లించనందున సదరు నగలను 22-8-64 తేదీ మధ్యాహ్నము 2 గంటలకు సిండికేటు బ్యాంకు తాడిపత్రి ఆవరణములో బహిరంగముగా వేలము వేసి వసూలయిన మొత్తములను బ్యాంకుకు రావలసిన బాకీకి (వడ్డీ యితర అన్ని ఖర్చులతో సహా) జమ కట్టుకొనబడును. అట్లు పూర్తిగా జమ కాబడనియెడల మిగిలిన మొత్తము రాబట్టుకొనుటకు, అందుకగు ఖర్చులు, నష్టములకు వారు పూర్తిగా జవాబుదారీగా వుంటున్నారు.

సదరు నగలను అమ్మగా వచ్చిన మొత్తమును మొదట బ్యాంకుకు చెల్లించవలసిన యావత్తు ఖర్చులకుగాని బంగారు కంట్రోలు మూలముగా వారిని చెల్లించమని కోరిన Margin amount కుగాని లేక వారినుండి బ్యాంకుకు రావలసిన యే యితర బాకీలకైనగాని జమ చేసుకొనుటకు బ్యాంకుకు పూర్తి హక్కు గలదు.

ఏ కారణముచేతనైనను నిర్ణయించిన తేదీకి వేలము వేయబడనియెడల బ్యాంకువారికి వీలయిన మరొక తేదీకి వేలము వాయిదా వేసుకొనుటకు గూడ హక్కు గలదు.

లోన్ నెం. & తేది	ఋణగ్రస్తుని పేరు & చిరునామా	విలువిడిపోయిన బాకీ మొత్తం
613/61 5-9-61	శ్రీ కసిరెడ్డి పెద్దకొండా రెడ్డి, S/o వెంకట సుబ్బారెడ్డి, వ్యవసాయదారుడు, 85, సిట్టూరు, పుట్లూరు P. O. తాడిపత్రి తాలూకా.	రు. 75/-
774/61 12-10-61	ఎక్కూరు సోమకొండ రెడ్డి, S/o చిన్నరామి రెడ్డి, వ్యవసాయదారుడు, బురుజుపల్లి, బెదుతూరు పోస్టు, జమ్మలమడుగు తాలూకా.	450/-
566/62 11-6-62	శ్రీ జి. సోమలింగారెడ్డి, S/o సోమిరెడ్డి, వ్యవసాయదారుడు, రైల్వే కొండాపురం పోస్టు, జమ్మలమడుగు తాలూకా.	265/-
595/62 15-6-62	శ్రీ పి. సోమలింగారెడ్డి, S/o కొండారెడ్డి, వ్యవసాయదారుడు, చెప్పూపల్లి పోస్టు, పులివెందల తాలూకా.	400/-
1042/62 17-8-62	శ్రీ తేర పెద్దపుల్లారెడ్డి, S/o గంగిరెడ్డి, వ్యవసాయదారుడు, దిగువలింగాల పోస్టు, పులివెందల తాలూకా.	490/-
1315/62 5-10-62	శ్రీ కాజా మొహిద్దిన్, S/o హాజీ సాహెబ్, హాస్పిటల్ విధి, తాడిపత్రి.	150/-
1529/62 20-11-62	శ్రీ ఎన్. వెంకటసుబ్బారెడ్డి, సూపర్‌వైజర్, కడప మార్కెట్ కమిటీ, రైల్వే కొండాపురం పోస్టు.	200/-
153/63 25-6-63	శ్రీ వి. కదిరెడ్డి, S/o సుబ్బారెడ్డి, సూపర్‌వైజర్, లాండ్ మార్టిగేజ్ బ్యాంక్ లిమిటెడ్, తాడిపత్రి.	600/-

తాడిపత్రి,
4-8-64

(సం) సి. సుబ్బన్న,
మేనేజరు.

రాష్ట్రవార్తలు

తిరుపతి నాట్యకళా పరిషత్తు

తిరుపతి, ఆగస్టు 3: స్థానిక శ్రీ వెంకటేశ్వర నాట్యకళా పరిషత్తు వారిచే నిర్వహింపబడుతున్న ఏకపాత్రాభినయ పోటీలకు శ్రీ ఆర్ వాదముని రెడ్డిగారు ప్రారంభోత్సవము జరుపుతూ తిరుపతిలో నాటకకళ ప్రదర్శనమునకు అనువగు హాలు లేదని తిరుపతి దేవస్థానంవారు నిర్మించదలచుకొన్న శ్రీ వెంకటేశ్వర ప్రార్థనామందిరం ఈ కొరతను తీర్చగలదని చెప్పారు..

సభకు అధ్యక్షత వహించిన శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మగారు, వేంకటేశ్వర నాట్యకళా పరిషత్తు కృషిని ప్రశంసిస్తూ ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడమీనా నుండి తగు ప్రోత్సాహము సహాయము ఇప్పించగలమని పేర్కొనిరి.

పరిషత్తు కార్యదర్శి శ్రీ అల్లాడి రామకృష్ణగారు అందరికీ స్వాగతం చెబుతూ ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటకఅకాడమి ఇస్తున్న ఆర్థిక సహాయం ఈ సంవత్సరం ఆలు చేయడంవలన కలిగిన లోటును వ్యక్తం చేసి తిరుగ వారు సహాయం ఇవ్వగలరనే ఆశను వెలిబుచ్చారు.

టెండరుకార్యదర్శి శ్రీసి. కె. ఆర్. జయరామ కృష్ణన్ నివేదికను సమర్పిస్తూ తమ సంస్థ పది సంవత్సరములుగా ఇటువంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు చెబుతూ పోటీలలో పాల్గొనబోవు నాటకముల గురించి వివరించారు.

శ్రీ వి.యస్. వెంకట నారాయణగారు వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

రాజమండ్రిలో శ్రీ ఆదుర్తికి సన్మానం

రాజమండ్రి, ఆగస్టు 5: ప్రముఖ తెలుగు చలనచిత్ర దర్శకుడు శ్రీ ఆదుర్తి సుబ్బారావుకు మొన్న ఇక్కడ విజయాటాకీసు హాలులో సన్మానం జరిపారు. పండితుల ఆశీస్సులతో, సన్మాన సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ జూపూడి వెంకటేశ్వరరావు పూలదండలతో అతిథుల నాహ్వానించారు. సన్మానసంఘం తరఫున శ్రీ దేవత రామమోహనరావు (శ్రీ ఆదుర్తికి బోటు చిత్రములు గల రతితఫలకమునూ, ఆదుర్తి దంపతులకు శ్రీ అక్కినేనికీ, శ్రీమతి సావిత్రికీ సుబ్బు వస్త్రములు బహూకరించి, స్వాగత సన్మానపత్రములు పఠించి సమర్పించారు. శ్రీ సుందరం (బాబూమూవీస్) శ్రీ ఆదుర్తి, శ్రీ అక్కినేని, శ్రీమతి సావిత్రి గార్లకు పట్టుశాలువలు బహూకరించారు. శ్రీ కె.వి. రత్నం ఫౌంటన్ పెన్లు బహూకరించారు.

రాజమండ్రి ఫిలింఫాన్సు సంఘం, పశ్చిమ గోదావరి సినీ ప్రేక్షక సంఘం, కొవ్వూరు సినీ ప్రేక్షక సంఘం, శ్రీ ఉప్పొడ రామచంద్రారెడ్డి, దేవీచౌకు బిక్క సంక్షేమ సంఘం వారలు తమ తమ అభినందన పత్రాలను చదివి పూలమాలలు వేశారు. శుభసందేశాలను డా. వెలయన్ చదివారు.

సినీనటి శ్రీమతి సావిత్రిగణేశన్ సభను ప్రారంభిస్తూ, శ్రీ ఆదుర్తి సుబ్బారావుకు వారి వ్యక్తిగతంలో జరుగుతున్న ఈ సన్మానాన్నిచూచే అవకాశం కల్గనందుకు గర్విస్తున్నామన్నారు: శ్రీ ఆదుర్తి సుబ్బారావు అభినందన సంస్థకు శ్రీమతి సావిత్రి ఆవిష్కరించారు. శ్రీ ఆదుర్తి సుబ్బారావుకు 'దర్శక సామ్రాట్' బిరుదము ఇవ్వడమైనది. శ్రీ పిడపర్తి కృష్ణమూర్తిశాస్త్రి శ్రీ ఆదుర్తిని ఆశీర్వదించారు. శ్రీ ఆదుర్తి గోదావరికి, రాజమండ్రికీ కీర్తి తెచ్చారని శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ అన్నారు. శ్రీ పైడిపర్తి సత్యానందం శ్రీ ఆదుర్తి అభినందన పద్యాలు చదివారు. శ్రీ పాలాది అప్పారావు, శ్రీ ఉప్పల నరసింహామూర్తిగార్లు కూడా మాట్లాడారు. సభకు అధ్యక్షతవహించిన శ్రీ అక్కిచేవి నాగేశ్వరరావు మాట్లాడుతూ, శ్రీ ఆదుర్తి సుబ్బారావు 'మూగమనసులు' లాంటి హిందీచిత్రానికి దర్శకత్వం వహించి జాతీయస్థాయి దర్శకులుగా పేరుపొందాలన్నారు.

శ్రీ ఆదుర్తి సుబ్బారావు తమకు జరిపిన సన్మానానికి కృతజ్ఞతను తెలుపుతూ, ఇప్పట్లో 5, 6 గురు ప్రసిద్ధ నటులున్నారనీ, వారు తమకు ఖాళీలేదంటే ఫీలిం ఆగిపోతోందనీ, అందుచేత కొత్తనటులను రంగంలోకి తేవలసివచ్చిందని అన్నారు.

శ్రీ పైడి వెంకట్రావు వందనసమర్పణ చేశారు.

శ్రీ అక్కిచేవి, శ్రీ ఆదుర్తిగార్లకు రాజమండ్రి లయన్స్ క్లబ్‌వారు వెంకటేశ్వర టాకీసులో విందుచేశారు. (స్వ. వి.)

సహకారశిక్షణ తరగతులు

తెనాలి, ఆగస్టు 7: ఇటీవల వేటపాలెంలో సహకార విద్య ప్రణాళిక మహాసభ జరిగిన సందర్భంగా, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల భవనంలో సహకార శిక్షణ తరగతులు ప్రారంభించబడినవి.

ఈ సందర్భంగా శ్రీ పి.హెచ్. శ్రీరామమూర్తి (సహకారోద్యమ ప్రవారక్) మాట్లాడుతూ 40 రోజులు ఈ సహకార శిక్షణ తరగతులు జరుగుతవనీ, 30 మంది ఈ తరగతులలో చేరారనీ చెప్పారు. సభాధ్యక్షుడు శ్రీ కన్నెగంటి రెడ్డన్న (జిల్లా సహకార బ్యాంకు అధ్యక్షుడు) మాట్లాడుతూ, గుంటూరు జిల్లాలోని 1400 సొసైటీలలోనూ 160 సొసైటీలకు మాత్రం ఎరువులు సరఫరా చేయడం జరుగుతున్నదనీ, ఇకనుండి రైతుకు రు 4 వేలదాకా ఋణాలు ఇవ్వ నిశ్చయించామనీ అన్నారు. అంతకుముందు చుండూరు మార్కెటింగ్ సొసైటీఅధ్యక్షుడు శ్రీ కావూరు నరసింహారావు సహకారవతాకను ఎగురవేశారు. తెనాలి సమితి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు, స్థానిక రైతుప్రముఖుడు శ్రీ కావూరు అప్పయ్య, శ్రీ వి. ఎ. ప్రసాద్‌గార్లు ప్రసంగించారు. తెనాలి పంచాయితీసమితి అధ్యక్షుడు శ్రీ ఘంటూ రామకృష్ణయ్య సభను ప్రారంభించారు. శ్రీ కావూరు సాంబశివరావు వందనసమర్పణచేశారు. (స్వ. వి.)

పొద్దుటూరులో కలరా

పొద్దుటూరు, ఆగస్టు 5 : ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలో రామేశ్వరం బొల్లవరము ప్రాంతములలో చెదురు ముదురుగా కలరా వ్యాపించి ఇద్దరు ముగ్గురు మరిణించినట్లు తెలుస్తున్నది. 15 రోజులుగా పట్టిన జడివాన ఈ వ్యాధిని ఇంకా ఉధృతపరచగల సూచన ఉన్నది.

ఇటటికి కొన్ని నెలల సమీపమున ఉన్న ఇరువైపుల గ్రామములో కలరా ఉధృతముగా ఉన్నటుల తెలియుచున్నది. గ్రామములో కలరా ఎక్కువగా ఉన్న కారణమున వెలపలిలో యుండు ఎల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలకు బాలురు హాజరు కాని కారణముచే స్కూలు మూయుటకు పరిషత్తువారిని స్కూలు ప్రధానోపాధ్యాయులు కోరినటుల తెలియుచున్నది. (స్వ. వి.)

బందరు చౌకడిపోలు

బందరు, ఆగస్టు 4 : బందరులోని చౌకడిపోలను ఇప్పటివరకు నడ్డలుచేస్తున్న అక్కుల్లబియ్యం క్వింటాల్ 58 రూ నుండి నేడు మిల్లర్లు రూ 64 లకు పెంచి ఆ ప్రకారం కిల్లు ప్రసిస్తున్నారు. ఈ పద్ధతిని కిలో 66 పైసలు వంతున, డిపోదార్లు అమ్మాల్సి ఉంటుంది.

ప్రభుత్వం అధికారపూర్వకంగా ధరలు ప్రకటించకపోలువా మిల్లర్లు 58 రూ. నుండి 64 రూ. ధర పెంచటంవల్ల అధికభాగం డిపోదార్లు నేడు సరుకు కొనుగోలు చేయలేదు. ఈ విషయం తహశీల్దారు వెళ్లి విన్నవించుకున్నారు.

మదరాసు వార్తలు

ఆనందనాయకి, సరోజినీల సేవ

ముఖ్యమంత్రి భక్తవత్సలం ప్రశంస

మద్రాసు, ఆగస్టు 11 : శాసనసభ్యురాలు శ్రీమతి టి. ఎస్. ఆనందనాయకి, కేంద్ర షెంఘర్ పంచ్జేమ్‌మండలి సభ్యురాలు శ్రీమతి సరోజినీవరదప్పన్ మద్రాసు రాష్ట్రానికి చేస్తున్న బహుముఖ సేవను ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం, పలువురు ఇతర ప్రముఖులు సన్నాయిపాయంత్రం శ్రేష్ఠ ఒక అభినందనసభలో ప్రశంసించారు.

శ్రీమతులు ఆనందనాయకి, సరోజినీవరదప్పన్ అమెరికా ప్రభుత్వ ఆహ్వానంపై లండన్‌లో ఏర్పాటుచేయబడిన పండర్వాన్ని పురస్కరించుకొని సెయ్యిద్ హాబీబుల్లా కంపెనీ (తాజామహల్, కలశంజీడీల్ కంపెనీ) వారు తమ ఫ్యాక్టరీ ఆవరణలో ఈ అభినందన సభ ఏర్పాటుచేశారు.

సభకు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం అధ్యక్షతవహించారు. అమెరికా కాన్సుల్‌కు చెందిన పలువురు అధికారులు, పురప్రముఖులు సభకు హాజరయ్యారు. కంపెనీ న్యాయవాది శ్రీ టి. ఆర్. రామప్రసాదరావు సభికులకు, వక్తలకు, ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు.

శ్రీ భక్తవత్సలం మాట్లాడుతూ అమెరికా ప్రజల జీవనవిధానాన్ని, ఆదర్శాలను తెలుసుకునేందుకు ఈ పర్యటన మూలంగా శ్రీమతులు ఆనందనాయకి, సరోజినివరదప్పన్‌లకు చక్కని అవకాశం లభించగలదనీ, స్వదేశానికి తిరిగివచ్చాక వారికి ఈ అనుభవం ప్రయోజనకరం కాగలదని అశిస్తున్నామనీ అన్నారు. మనం ఈ నాడు దేశంలో ప్రజల జీవనవిధానాలు బాగు పరచడానికి పెక్కు కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నామనీ, జాతి, మత, కుల, విభేదాలతో నిమిత్తంలేకుండా ప్రభుత్వం అన్ని వర్గాల వారి సంక్షేమంకోసం పాటు పడుతోందనీ చెప్పారు. సయ్యిద్ హాబీబుల్లా కంపెనివారు తమ ఫ్యాక్టరీలో అన్ని వర్గాలవారికి ఉద్యోగ సదుపాయాలు కల్పించినందుకు ఆయన హర్షం వ్యక్తం జేశారు.

పార్లమెంటుసభ్యుడు శ్రీ టి. చంగల్వరాయన్, రాష్ట్రప్రభుత్వ స్థానికసంస్థల మంత్రి శ్రీ ఎస్. ఎం. ఎ. మజీద్, శాసనసభ్యుడు శ్రీ పళని, ప్రభృతులుకూడా శ్రీమతులు ఆనందనాయకి, సరోజినీగారల గుణగణాలను, సేవా రత్నరతతను కొనియాడారు:

శ్రీమతి సరోజినీ వరదప్పన్ అభినందన సభకు హాజరు కాలేకపోయారు.

సభకు పూర్వం అల్పాహారవిందు ఏర్పాటు అయింది.

మోటారు వాహనాల గూర్చి భోగట్టా

మద్రాస్, ఆగస్టు 10 : భారతరోడ్డు రవాణా సంస్థల విందు సమావేశములో మాట్లాడుతూభారతదేశములో 8,50,000 మోటారు వాహనాలు వున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు శ్రీ టి. ఎస్. రాజు చెప్పారు. అయితే దీనిలో ప్రవేటువి ఎన్నో, లారీలు బస్సులు ఎన్నో వివరాలు లేనందున వుత్పత్తి దార్లకు చిక్కుగావుందనీ, మానె, టైర్లు, రబ్బరు కంపెనీలు మార్కెటు పరిశోధన జరిపిస్తే బాగుంటుందని ఆయన సూచించారు, వామమ్మాతముగా రుసుము తీసుకొని అమెరికాలోవలె వాహనాలను ప్రతి సంవత్సరము రిజిస్టరుచేసి ఏర్పాటుపుంటే రోడ్డుమీద ఏరకం వాహనాలు ఎన్ని తిరుగుతున్నదీ తేలుతుందని ఆయన అన్నారు.

అంతర్జాతీయజీవనం: అమెరికన్ యువకుల అనుభవాలు

మద్రాస్, ఆగస్టు 10 : అంతర్జాతీయ జీవనము ప్రయోగ పథకముక్రింద మద్రాస్‌లో మూడువారాలపాటు కుటుంబాలతో కలసివున్న వదకొండుగురు అమెరికన్ విద్యార్థులు అతిమర్యాద ఫలితముగా ఆనందాతిశయిని వెళ్లడించారు. నౌకర్లను పెట్టుకోలేని కుటుంబాలతో తమను వుంచివుంటే బాగుండదని వారు అభిప్రాయపడ్డారు, సినిమాలు చాలా పాడుగుగావుండి విసుగు పుట్టించేట్టుగా వున్నాయన్నారు.

ప్రణాళికా పథకాల అమలు

మద్రాస్ ఆగస్టు 10 : మద్రాస్ రాష్ట్రంలో ప్రణాళిక పథకాలు అనుకున్న ప్రకారం అమలు జరుగుతున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిసంఘం నేడు సమావేశమై ప్రణాళిక పథకాల అమలును పురోగతిని పరిశీలించారు. ఆహార పరిస్థితిపై ప్రధానమంత్రి లేఖ ఇంకా లభించలేదని ముఖ్యమంత్రి అన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవం ఖర్చుల పరిమితి

మద్రాస్, ఆగస్టు 10 : స్వాతంత్ర్య దినోత్సవము సందర్భమున ఖర్చు కార్పొరేషన్‌లో రు 200 లకు, మునిసిపాలిటీలలో రు 30, పంచాయతీలలో రు 10 లకు మించకూడదని ప్రభుత్వము వుత్తర్వువేసింది.

గమనిక

కోరి పైస్కూలు నూతనభవనాల నిర్మాణానికి రు 125 వేలు అందనవేయబడ్డవి. ఆగస్టు 11 వ తేదీ నుండి 2 వ పుట శీర్షికలో యీ వార్త 125 లక్షలుగా పడినది. దానిని రు 125 వేలుగా లేక 1.25 లక్షలుగా గమనించగర్హన.

ఆహారవారం

రాష్ట్ర వ్యవసాయ కూలీల యూనియన్ విజ్ఞప్తి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి.)

విజయవాడ, ఆగస్టు 6 : ఈనెల 9 నుండి 16వ తేదీ వరకు 'ఆహారవారం' జరుపవలసిందిగాను, సభలు ప్రదర్శనలు జరిపి ప్రభుత్వానికి అర్జీలు పంపవలసిందిగాను ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కూలీల యూనియన్ కార్యవర్గం ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

గత సోమవారం ఇక్కడ శ్రీ కె. మోహన్ రావు (యూనియన్ ప్రెసిడెంట్) అధ్యక్షతన సైకార్యవర్గ సమావేశం జరిగింది.

అన్ని గ్రామాలలోనూ పౌరధర దురాణాలను ప్రారంభించవలసిందిగాను, పేదవారి ధాన్యాలను కొనుక్కుపోవడానికు వీలుగా వ్యక్తిగతమైన పూటమీద పేదలకు బుణాలను యివ్వవలసిందిగాను, పశువులు మేపుకునేందుకు పనూలు చేసే సుంకమునుండి పెద్ద ప్రాంతాలన్నిటిని మినహాయించవలసిందిగాను ఈ సమావేశం రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ప్రారంభములో ఈ సమావేశంవారు కీర్తిశేషులైన శ్రీ నండిల జవహర్‌లాల్ నెహ్రూకు జోహారు అర్పించారు. ప్రెంచి కమ్యూనిస్టు వాయకుడు కి.శే. శ్రీ థోరేజ్, స్వర్గీయ బెలాకువాడ నరసింహం, డా. బలిగ, డా. ఎస్. ఎం. జయసూర్యగార్లకు కూడా జోహారు అర్పించారు.

సత్యాగ్రహం ఉపసంహరించబడి నలుగు మాసాలైనా, సత్యాగ్రహులపై కేసులు నడుపుతున్నందుకు, రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తూనూ, విజయవాడ, మెదక్‌లకు చెందిన సత్యాగ్రహులపై కేసులను ఉపసంహరించవలసిందిగా కోరుతూనూ సమావేశం తీర్మానించింది.

శంకర్ మంత్రివర్గంపై చాకోవర్గం వ్యతిరేకత

త్రివేండ్రం. ఆగస్టు 9 : కేరళలో శంకర్ మంత్రివర్గం రాజీనామా చెయ్యాలని ప్రధాన మంత్రికి, కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి వచ్చ చెప్పడానికి "చాకో" వర్గం తాలూకువారు ఢిల్లీకి రాయబారం వెళ్లారు.

శ్రీ శంకర్‌పై అవినీతి ఆరోపణలను గురించి దర్యాప్తు జరిపించాలనికూడా వీరు కోరగలరని తెలుస్తున్నది.

క్రీడారంగం

కడప స్టేడియమ్‌కు శంకుస్థాపన

సామాన్యప్రజల అవసరాలకు తక్షణ ప్రాధాన్యం

భారీపరిశ్రమల రంగంలో కొన్ని ప్రాజెక్టులు వాయిదా: శ్రీశాస్త్రి సలహా

న్యూఢిల్లీ, ఆగస్టు 10: ప్రభుత్వ వ్యయాన్ని బాగా తగ్గించి వేయవలసినదిగా కోరుతూ ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి కేంద్రమంత్రులందరికీ జాబు వ్రాశారు. సామాన్య ప్రజలకు ప్రయోజనకరమైన ప్రాజెక్టులకు తక్షణ ప్రాధాన్యం యివ్వాలని ఆయన ఉద్ఘాటించారు.

ఇంకా పని ప్రారంభించవలసివున్న భారీ పరిశ్రమల రంగంలోని కొన్ని ప్రాజెక్టులను వాయిదా వేయాలని గూడా ఆయన సూచించారు.

ఇప్పుడు, వచ్చే సంవత్సరంలోను డబ్బు కేటాయించవలసిన ప్రాజెక్టులు, కార్యక్రమాలన్నిటికీ కొత్త అంచనాలు తయారు చేయవలసినదిగాగూడా ప్రధానమంత్రి కోరారు.

అర్థికమంత్రి, ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు యీ పునఃపరిశీలనను జరుపవలసి ఉంటుంది.

ఒక ప్రతిష్టంభనకు దారి తీసేటట్లు కనిపిస్తున్న ఒక పరిస్థితిని దేశం ఎదుర్కొంటున్నదనీ, కాబట్టి ప్రభుత్వ వ్యయాన్ని బాగా తగ్గించవేయాలనీ శ్రీ శాస్త్రి, గత వారం తన కాబినెట్ మంత్రులకు వ్రాసిన లేఖలో సూచించినట్లు తెలుస్తున్నది. అభివృద్ధి కార్యక్రమాలలో ప్రాథమ్యాలను నిర్ణయించవలసి వస్తే ప్రజలకు ఎంతో అత్యంత ప్రాధాన్యమైనదిగా ఆయన అభిప్రాయపడ్డారు.

త్వరలో డబ్బుకేటాయించనున్న ప్రాజెక్టులను అర్థికమంత్రి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సమీక్షించినప్పుడు, తక్షణం పెద్దమొత్తాలు పొదుపు కావటంమాత్రమే కాకుండా, దీర్ఘకాలిక లక్ష్యాల సంసిద్ధత వేగిరింపబడుతుందనిగూడా భావిస్తున్నాను.

పూర్తి అయినప్రాజెక్టులు జాతికి మంచిప్రతిఫలాన్ని యిచ్చేటట్లు చూసవలసి ఉన్నదని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి తెలిపినట్లుభావించబడుతున్నది.

ఎంతో త్యాగంలోను, రోజురోజుకు హెచ్చిపోతున్న వస్తువులభారంలోను పెట్టిజనపెట్టుబడులనుంచి వీటికి అందుతున్న ప్రతిఫలం ఏమాత్రం చాలిపోనటంలేదనుకు అమితవిరాకు లిగినట్లున్నట్లు ఆయన పేర్కొన్నారు.

గత కొద్ది సంవత్సరాలుగా తాము భరిస్తున్న అదనపుభారాలు, మంచి ప్రయోజనాలను తెస్తున్నాయనే భావం ప్రజలకు కలగటం అత్యంత వాంఛనీయమైనదిగా ఆయన అభిప్రాయపడ్డారు.

యింటూవికి మరింత కఠినమైన ప్రమాణాలను పాటించవలసినదిగా ఆయన కోరారు.

అయితే దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలకు యిస్తున్న ప్రాధాన్యాన్ని తొలగించి మార్చివేయాలనిగాని, లేక ఆ లక్ష్యాలను వదలుకోవలసినది లేదు మానివేయటంలేదని ప్రధానమంత్రి విశదంచేశారు.

కేంద్రప్రభుత్వంలోని సహాయ మంత్రులకు గూడా యీ లేఖ వ్రాయబడ్డది. ఈ లేఖ ప్రతులను రాష్ట్ర ముఖ్యమంత్రులకు పంపుతూ, అందులో సూచించబడిన ప్రధాన్యాల పద్ధతిని పాటించవలసినదిగా శ్రీ లాల్ బహదూర్, వారిని అభ్యర్థించారు.

సామాన్య ప్రజలకు ప్రయోజనకరంగా ఉండగల ప్రాజెక్టులకు మాత్రమే తక్షణ ప్రాధాన్యం యివ్వాలని శ్రీ శాస్త్రి తన లేఖలో సూచించినట్లు తెలుస్తున్నది. సామాన్య మానవునికి ముఖ్యంగా కావలసినది తినటానికి ఆహారము, ఉండటానికి ఇల్లు—ఆశ్రయము—వైద్య సదుపాయాలు, ఉద్యోగ అవకాశాలూనని. యీ అవసరాలను తీర్చటానికి అనుగుణ అర్థకల్పన భావిలోని ప్రభుత్వ విధానాలు రూపొందించబడాలనీ గూడా ఆయన యీ లేఖలో పేర్కొన్నారు.

సమాజ అభివృద్ధి శాఖ ముఖ్యంగా, వ్యవసాయోత్పత్తిని పెంపుచేయటమే తన ధ్యేయంగా పెట్టుకోవాలి శ్రీ శాస్త్రి సూచించారు.

వాల్గవ ప్రణాళికకు సహజంగా పునాదికాగల మూడవ ప్రణాళిక కార్యక్రమాలను గురించే తాను ముఖ్యంగా చెప్పదలచానన్నారు.

ఈ పునాది పటిష్టం కావటానికి కొత్త ప్రాజెక్టులను ప్రారంభించటంకాదనీ, ఇదివరకే ప్రారంభించబడిన ప్రాజెక్టులు శీఘ్రంగా పూర్తి అయ్యేటట్లు, తగిన పెట్టుబడి అవసరాలను సమకూర్చటానికి ప్రత్యేకనిధి ఏర్పరచటం అవసరమనీ శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి తెలిపినట్లుభావించబడుతున్నది.

పిక్‌నిక్‌లో పాముకాటు

ఇద్దరు విద్యార్థినుల మృతి

ఖమ్మం, ఆగస్టు 10: ఇక్కడికి మూడు మైళ్ళలోని మహాదేవపురంలో పాము కరచినందున ఇద్దరు విద్యార్థినులు నిన్న చనిపోయారు.

ఈ ఇద్దరు విద్యార్థినులు మధిర హైస్కూలుకు చెందినవారు.

మధిర హైస్కూలు విద్యార్థినులు కొంతమంది వనభోజనము చేసేందుకు (పిక్‌నిక్) వెళ్ళారు. విద్యార్థినులంతా ఒక యింటిలోని నిద్రపోతుండగా పై ఇద్దరు విద్యార్థినులను పాము కరిచింది. వెంటనే స్పృహతప్పిపోయారు. ఆస్పత్రికి తీసుకవెళ్లుతుండగా దారిలో నేమరణించారు.

విస్తరణవాదం విసర్జించేవరకు చైనాకుసమితిలోస్థానంసున్న

అమెరికా రాయబారి చెస్టర్ బౌల్సు ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 10: విస్తరణ విధానమును విసర్జించి, ఇతరదేశాలపై దురాక్రమణను మానేవరకు సమితిలో చైనా సభ్యత్వమునకు ఎవరూ అంగీకరించరని భారతదేశంలోని అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్సు నేటి సాయంత్రం ఇక్కడ పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

శ్రీ బవుల్సు నేడు ప్రత్యేక విమానములో విశాఖపట్నంనుండి ఇక్కడికివచ్చారు.

1950 లో కొరియాపై దురాక్రమణ చేపివుండకపోతే చైనా వీనాడ్ ప్రపంచసంస్థ సభ్యురాలైవుండేదని శ్రీ బవుల్సు అన్నారు.

"అప్పటినుండి చైనా దురాక్రమణలను కొనసాగిస్తూ ఇతరుల ప్రాంతాలను స్వాధీనపరచుకొంటూవేవుంది. 1362 లో భారత్‌పై చేసిన దాడివారి విస్తరణ దృక్పథానికి ప్రత్యక్షనిదర్శనము అనాదిమంచి చైనాచరిత్రను గమనిస్తే చైనావారితో విస్తరణ, ఆక్రమణ దృక్పథమే కనిపిస్తుంది.

"ప్రపంచము, సోవియట్ యూనియన్‌ల ధోరణిని తెలుసుకునేందుగాను అమెరికన్ ఓడలపై దాడిచేయవలసిందిగా ఉత్తరవియత్నాంను చైనా ప్రోత్సహించివుంటుంది. ప్రపంచ అభిప్రాయం చైనాకు, ఉత్తరవియత్నాంకు వ్యతిరేకంగా వుండటం చాలా సంతోషమైన విషయం. దురాక్రమణ చేసిన చైనా తప్పించుకోలేదని అమెరికా రుజువుచేసింది" అని శ్రీ బవుల్సు అన్నారు.

ఉక్కుపరిశ్రమలో పెట్టుబడి అవకాశాలను పరిశీలించేనిమిత్తము అమెరికానుండి ప్రవేటు కంపెనీల తాలూకు ప్రతినిధుల బృందము రానున్నట్లు అమెరికారాయబారి తెలియజేశారు.

'భారతదేశములో ఉక్కు ఉత్పత్తి అధికముగావలసివుంది. అమెరికా సహాయం విషయంలో ప్రయివేటురంగం, ప్రభుత్వరంగమనే వివాదంరాదు. అమెరికా సహాయంలో 75 నుంచి 80% సహాయం ప్రవేటు రంగములోని సంస్థలకే చెందుతున్నది" అని అమెరికా రాయబారి తెలియజేశారు.

సమర్థమైన వ్యవసాయం, విస్తృతమైన విద్యావిధకములు అధునిక సమాజానికి పునాదులనీ, భారతదేశంలో వ్యవసాయం విజయవంతము అవుటలో తమకు ప్రధానమైనపాత్ర వుందని శ్రీ బవుల్సు చెప్పారు. ఎరువులు, మేలురకము విత్తనాలు మారిన వ్యవసాయ పద్ధతులను వినియోగించి వ్యవసాయోత్పత్తిని అధికము చేయడమే ఆహారసమస్యను పరిష్కారమార్గమని అమెరికా రాయబారి చెప్పారు.

మైసూరులో వరదలు

4 వేల ఎకరాల పొలం జలమయం

(స్వకీయ విశేషము)

బెంగుళూరు, ఆగస్టు 11: కావేరీనదిలోను, పాతమైసూరు ప్రాంతంలో కావేరీ ఉపనదులలోను, కర్నాటక్‌లో మలప్రభ నదిలోనూ వరదలు వచ్చినందున అధికారులు ఆందోళన చెందుతున్నారు.

ఈ వరదల ఫలితంగాకొన్నిగ్రామాలు జలమయమయ్యాయి. నాట్లువేసిన 4 వేల ఎకరాలపొలము వరదనీటి క్రిందమునిగిపోయింది. మైసూరు—మెర్కారా రోడ్డుపై ఒకఫర్లాంగు దూరము వరదనీరున్నాయి. సురక్షిత స్థలాలకు వెళ్లిపోవలసిందిగా కొల్లెగల్ తాలూకాలోని ఆయా గ్రామాలవారిని ఆదేశించడముకూడ జరిగింది. సంజన్‌గూడు—ఊటీ రోడ్డుపై చాలా చోట్ల వరదనీళ్లున్నాయి. కర్నాటక్‌లో పూనా రోడ్డుపై మలప్రవరదనీళ్లు ప్రవహిస్తున్నాయి. రాకపోకలు బంద్ అయ్యాయి.

వరదలకు గురయిన గ్రామాల ప్రజలకు సహాయపడటంలో అధికారులు నిమగ్నులై వున్నారు.

స్వరణ్‌సింగ్‌కు నేపాల్ మంత్రి ఆహ్వానం

ఖాట్మండు, ఆగస్టు 10: నేపాల్ విదేశాంగ మంత్రి శ్రీ కీర్తినిధి బిస్టా భారత విదేశాంగ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్‌ను నేపాల్‌కు ఆహ్వానించవలసిందిగా నేడిక్కడ ప్రకటించబడింది.

ఇక్కడ వారంరోజులు గడిపి తిరిగి వెళ్ళి ఢిల్లీకి బయల్దేరిన భారత్‌లోని నేపాల్ రాయబారి శ్రీ యదునాథ్ ఖనాల్ ద్వారా ఈ ఆహ్వానం పంపబడింది.

స్థానిక వార్తాపత్రిక వార్త ననుసరించి సర్దార్ స్వరణ్‌సింగ్ పొరుగు ఆసియా రాజ్యాల పర్యటన సమయంలో నేపాల్ సందర్శిస్తారని అనుకుంటున్నారు. అయన ఖాట్మండులో నాలుగురోజులు ఉంటారు.

వృద్ధాప్య పింఛనులకు కేటాయించిన మొత్తాలు

చాలా జిల్లాలలో వినియోగించుకోనందుకు ముఖ్యమంత్రి విచారం

కర్నూలు, ఆగస్టు 11: దిక్కులేని వయోవృద్ధులకు పింఛనుగా యిచ్చే నిమిత్తము కేటాయించిన డబ్బు చాలా జిల్లాలలో వినియోగించుకోబడనందుకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి విచారాన్ని వెల్లడించారు.

గత శనివారం నందికొట్కూరులో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి యిలా అన్నారు: దిక్కులేని వయోవృద్ధులకు నెలకు రు 20 ల ప్రకారం ఉచితంగా యిస్తున్నాము. కర్నూలుజిల్లాలో యిప్పటికి 130 మంది మాత్రమేపై పింఛను అడిగినారంటే చాలా శోచనీయంగా వుంది.

వృద్ధులకిచ్చే పింఛనుకుగాను గత ఏడాదిరు 25 లక్షలు కేటాయించడమైనది. ఈ ఏడాది మరో రు 20 లక్షలు అదనంగా యివ్వాలనుకున్నాము. కాని, దురదృష్టవశాత్తు కొన్ని జిల్లాలకు కేటాయించిన మొత్తాలు వినియోగించుకోబడలేదు. వయోవృద్ధులకు పింఛను లభించజేయడంలో సహాయపడి, తద్వారా వారికి సేవ చేసేందుకు బి, డి. ఓ. లు మాదాలి."

కనరా దగ్గర బస్సుప్రమాదం

త్రిచూర్, ఆగస్టు 9: ఇక్కడకు 10 మైళ్ల దూరంలో వున్న కనరాపల్లి 'పీచ్' డామును చూడ్డానికి వచ్చిన ప్రయాణీకుల తోటి బస్సుకు ప్రమాదంజరిగిన కారణంగా 42 మందికి దెబ్బలు తగిలాయి. ఇందులో ఆర్గురికి మోస్తరు దెబ్బలు తగిలినట్లు తెలుస్తున్నది.

క్షతగాత్రులలో 20 మందిని జిల్లా ఆస్పత్రిలో చేర్చారు.

ఎత్తయిన ప్రదేశాన్ని ఎక్కబోయి. ఈ బస్సు హఠాత్తుగా బోల్తా కొట్టింది,

ఇందిరాగాంధీ

న్యూఢిల్లీ, ఆగస్టు 10: కేంద్రసమాచార ప్రచారశాఖ మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని సాహిత్య అకాడమీ కార్య నిర్వాహక మండలిలో భారత ప్రభుత్వ ప్రతినిధిగా నామినేట్ చేశారు.

నాల్గవ ప్రణాళికకు ద్రవ్యాధారాలు

ప్రణాళికాసంఘం యోచన: రు. 2500 కోట్ల అదనపుపన్నులకు కార్యబృందం సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 10: నాల్గవ ప్రణాళికలో ద్రవ్యాధారాల విషయంలో కొంతవరకు సులభమైన పైకరిని అవలంబించదంతగునని. దేశం సాధించదలచిన ఆర్థిక లక్ష్యాలను సాధించాలంటే ఇది చాలా ముఖ్యమని ప్రణాళికా సంఘం భావిస్తున్నది.

ప్రణాళికాసంఘం నేడు నాల్గవ పంచవర్ష ప్రణాళికలోనూ ద్రవ్యధారా వ్యవహారాలను గురించి చర్చించింది. దేశం ఇప్పుడు అభివృద్ధి వ్యవహారంలో ఒక స్థితిలోకి వచ్చింది, ఆ స్థితి నుంచి ఇక ఇప్పుడు వెనక్కుతిరిగే అవకాశం లేదనిగూడా ప్రణాళికా సంఘంవారు భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఒక్క ప్రజాస్వామ్యధర్మాదర్శనమూ, అది సరిగ్గా పనిచేయడము తప్ప మరి ఏదీగూడా భారతవాయకులు ప్రజలముందు వుంచిన లక్ష్యాల సాధనకు అడ్డంకారాదని, అడ్డంకాదనిగూడా ప్రణాళికా సంఘం అలోచిస్తున్నట్లు గోచరిస్తున్నాయి.

ద్రవ్యధారా కార్యబృందంవారు నాల్గవ ప్రణాళికలో ప్రభుత్వరంగంలో 13 వేల కోట్ల రూపాయల పెట్టుబడి అవసరమని సూచించారు: ఇందులో 2 వేల కోట్లు ప్రస్తుతం అమలుజరగడం ప్రారంభమైన కార్యక్రమాల నిర్వహణకు వినియోగపరచాలన్నారు. పాత ప్రైవేటు రంగంలో 7 వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు అంచనా వేశారు. ఇట్లా ఈ నాల్గవ ప్రణాళికలో మొత్తం 20 వేలకోట్లరూపాయల పెట్టుబడి ఈ కార్యబృందంచేత సూచితమైంది.

కార్యబృందంవారి ఈ ప్రతిపాదన దృష్టిలో ఇంకో అంచనాలవత్రం ఎదురు చేయబడింది. అందులో ప్రభుత్వరంగంలో పెట్టుబడులను రు.15 వేల కోట్లు అంచనా వేయడం జరిగింది. అభివృద్ధి సాధనకు, ప్రజల జీవనప్రమాణోన్నతికి ఇంతటి పెట్టుబడి అవసరమని ఈ పత్రం పేర్కొంటున్నది.

ఇప్పటి ప్రణాళికాసంఘం ఈ సమావేశానికి అర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి హాజరుకాలేదు. అర్థికశాఖ ఉద్యోగులు, ప్రధానమంత్రి కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా హాజరైనారు.

ఈ సమావేశంలో ప్రణాళికాసంఘం నాల్గవ ప్రణాళిక మొత్తాన్నిగురించి వివిధమైన నిర్ణయము చేయలేదని, ఆఖరికి తాత్కాలికమైన నిర్ణయాన్ని గూడా చేయలేదని తెలుస్తున్నది.

నాల్గవ ప్రణాళికలో మొత్తం ఖర్చు అంచనా 20 వేల కోట్లయినప్పుడు, ఆ మొత్తాన్ని సమకూర్చుకునేందుకు గూడా పద్ధతులు కార్యబృందం పత్రంలో సూచింపబడినాయి, దానినిబట్టి (1) ఇప్పుడు నస్తున్న ఆదాయలలోంచి మిగులు రు. 1910 కోట్లు, (2) ప్రభుత్వ వ్యాపారము, పరిశ్రమలు మొదలైన వాటివల్ల రు. 1350 కోట్లు, (3) మార్కెట్ బుణాలు, చిన్నతరహా పొదుపు మొత్తాలు, మామూలు బడ్జెట్‌ల వల్ల వసూళ్లుపడే మొత్తాలు అయ్యాయిటి, ప్రావిడెంటు ఫండులలో సహా రు. 4185 కోట్లు, (4) విదేశీ సహాయం 22500 కోట్లు, (5) అదనపు పన్నులు రు. 2500 కోట్లు, (6) లోటుదారి ద్రవ్యవిధానం మూలంగా రు. 500 కోట్లు.

కొత్తపన్నుల్లోకి కేంద్రం రు. 2025 కోట్ల దాకాను, రాష్ట్రాలు రు. 425 కోట్ల దాకాను విధించడం తగునని ఈ బృందం అంచనావేసింది.

భూపతనంవల్ల తల్లి, శిశువు మృతి

ఉదకమండలం, ఆగస్టు 10: గత వారాంతంలో భూపతనంవల్ల 18 ఏళ్ళ యువతి, ఆ మె శిశువు మరణించినట్లు ఇక్కడకు వార్త వచ్చింది.

ఈ యువతి, ఆమె మూడేళ్ళ శిశువు ఇంట్లో ఉన్నప్పుడు భూ పతనం సంభవించి ఇల్లు మట్టిలో కప్పడిపోయింది. తల్చలి తంగా వారిద్దరు మరణించారు.

బ్యాంకుఉద్యోగుల కోర్కెలు! సంజీవయ్య ఆశాభావం

కలకత్తా, ఆగస్టు 10: ఆగస్టు 13 వ తేదీన ఢిల్లీలో జరిగే త్రైపాక్షిక సమావేశంలో బ్యాంకు ఉద్యోగుల 'సహేతుకమైన కోర్కెలు' తీర్చబడగలవని ఆశిస్తున్నట్టు నేడు కేంద్ర కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య తెలియచేశారు.

శ్రీ సంజీవయ్య బెంగాల్ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్యయొక్క వార్షిక సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ బి. ఎన్. నహార్ ప్రారంభోత్సవం జరిపారు.

సర్కార్స్ పాలిటెక్నిక్, మచిలీపట్టణం-2.

ఎల్.సి.ఇ., ఎల్.ఎం.ఇ., ఎల్.ఇ.ఇ., ఎల్.ఆర్.ఇ.,

గవర్నమెంటు పాలిటెక్నిక్‌లో పై కోర్సులకు సీటు దొరకనివారు ఆం. ప్ర. గవర్నమెంటు సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఇంజనీరింగ్ పరీక్షల నిచ్చి గవర్నమెంటు, పబ్లిక్ సంస్థలలో మంచి ఉద్యోగములు గ్యారంటీగా సంపాదించగలరు. సంవత్సరానికి రెండుసార్లు కోర్సులు నడిపించుచూ, రాష్ట్రమంతటిలో పొందు పరచిన ఫీజులను, ఫస్టు క్లాసులను పొందుచున్న ప్రసిద్ధ సంస్థ. ప్రాస్పెక్టస్, అప్లికేషన్ ఫారం ఒక రూపాయి. ఎన్. టి. జ్ఞానప్రకాశం, ఎం.ఇ., ఎ.ఎం.ఐ.ఇ., ప్రిన్సిపాల్, రిటైర్డు సూపరింటెండింగ్ ఇంజనీర్.



హెడ్ ఆఫీసు బొంబాయి

భారతదేశమంతటా వ్యాపించివున్న 140 కార్యాలయాల ద్వారా సేవచేస్తున్నది

దేనా బ్యాంక్

మా కార్యాలయము

మహారాష్ట్ర.....56
గుజరాత్.....69
ఢిల్లి.....4
పశ్చిమ బెంగాలు.....3
మధ్య ప్రదేశ్.....2
మదరాసు.....2
మైసూరు.....2
ఆంధ్ర ప్రదేశ్.....1
కేరళ.....1

* ఇందోర్, జైపూర్, పంజిలలో త్వరలోనే క్రొత్త కార్యాలయములు తెరవబడును

దేవకరణ్ నాన్‌జి బ్యాంకింగ్ కం. లి.,
రిజిస్టర్డ్ ఆఫీసు: దేవకరణ్ నాన్‌జి బిల్డింగ్స్,
17, హాట్సిమన్ సర్కిల్, ఫోర్ట్, బొంబాయి-1.
ప్రవీణ్‌చంద్ర వి. గాంధి మానేజింగ్ డైరక్టరు.

మద్రాసులో మా 2 ఆఫీసులు:
* మౌంటు రోడ్. * నేతాజి సుభాష్‌చంద్ర బోస్ రోడ్.

ప్రఖ్యాత ఔషధము

60 యేండ్లకు పైగా

జమ్మివారి లివర్‌క్యూర్

బిడ్డల యొక్క లివర్ మరియు స్ప్లీనో వ్యాధులకు ప్రఖ్యాత ఔషధము.

జమ్మి వెంకటరమణయ్య & సన్స్, మద్రాస్-4.

బ్రాంచీలు:
బెంగళూరు-2; కుంభకోణం;
తిరుచిరాపల్లి-2; హైదరాబాద్-20

బహిరంగ ప్రకటన

1964 జూలై 1 వ తేదీనుండి మేము మా వ్యాపార సంబంధమును మెసర్స్ మోడీ ఎలెక్ట్రోడ్స్ నస్లయి ఏజెన్సీ, మద్రాసు అండ్ బెంగుళూరు మరియు మెసర్స్ పి. జి. కార్పొరేషన్, ఎర్నాకులం వార్లతో వదలుకొన్నామని మా పోషకులందరికీ యీ నోటీసుద్వారా ఎఱుకపర్చడమైనది. కాబట్టి, సదరు తేదీ తరువాతను, యికమీదను వారితో మా తరఫున యెవరైన యెట్టి సంప్రదింపులు జరిపివున్నను వానితో మాకు యెట్టి బాధ్యతయు లేదు.

మోడీ ఆర్క్ ఎలెక్ట్రోడ్స్ కం॥
ప్రొప్రయిటర్స్: మోడీ ఇండస్ట్రీస్ లి॥
మోడీ నగర్ (యు.పి.)

4¾ శాతం 1976 వ సం. పు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం

విడుదలరేటు రూ. 99.50 శాతం

1964 ఆగస్టు 24 వ తేదీన ప్రారంభం

మొత్తం విరాళాలు సుమారుగా రూ. 11 కోట్లు కావడంతోనే యీ ఋణాన్ని ముగించడం జరుగుతుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ 1964 ఆగస్టు 29 వ తేదీ దాటదు.

తరళాస్తులు (ఎ) బెంగుళూరు, బొంబాయి (ఫోర్టు, బైకుల్లా) కలకత్తా, మద్రాసు, నాగపూర్, కొత్త ఢిల్లీలలోని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయాలలోగాని, (బి) పాట్నాలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలోగాని (సి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ట్రెజరీ పనులను నిర్వహిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూరు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు బ్రాంచీలోగాని, (డి) రాష్ట్రంలో అంకం (సి) వల్ల ఆ వర్తింపబడని ప్రాంతాలలోగల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలోగాని (ఇ) రాష్ట్రంలో అంశాలు (సి) మరియు (డి) ల వల్ల ఆ వర్తింపబడని ప్రాంతాలలోగల ప్రభుత్వ ట్రెజరీలలోగాని, సబ్ ట్రెజరీలలోగాని తీసుకోవడం జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోగల ఏ ట్రెజరీనుండైనా, సబ్ ట్రెజరీనుండైనా, లేదా పైన పేర్కొన్న ఏ కార్యాలయమునుండైనా, ఏ బ్రాంచీనుండైనా దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవచ్చును.

మీరు డ్రిల్లు, లాంగ్‌క్లాత్ కొనేటప్పుడు...
ట్వీన్ టస్కర్
చిహ్నంకోసం చూడండి.
మీరు విశ్వసించదగిన నాణ్యతకు ఇది గుర్తు
హార్వే ట్వీన్ టస్కర్
డ్రిల్లు, లాంగ్‌క్లాత్
మధుర మిల్స్ ఉత్పత్తి
నాణ్యమైన నూలుకు మారుపేరు.
మధురమిల్స్ కంపెనీ లిమిటెడ్, మధురై
మేనేజింగ్ ఏజెంట్లు: ఎ & యఫ్ హార్వే లిమిటెడ్
మధురకు చేరిన హార్వీన్

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ శ్రావణ శు॥ పంచమి 1964 సం॥ ఆగస్టు 12 బుధవారం
శు॥ పంచమి సా. 5-38. హస్త వ. 11-51; వర్జ్యం రా. 8-14 ల 9-55 కు.
శు॥ షష్ఠి ఆగస్టు 13 గురువారం
శు॥ షష్ఠి సా 6-23; చిత్రా వ 1-4; వర్జ్యం సా. 7-7 ల 8-51 కు.

ఆంధ్రపత్రిక
ఒరులేయవి యొనరించిన
మరపర యుపకారము తన మనంబునసగు దా
నొరులకు నవి సేయుటయిం
పరాయణము పరమధర్మపథము కల్యన్.
(పోతన భాగవతము)
శ్రీ క్రోధి సం॥ శ్రావణ శు॥ పంచమి
బుధవారం

ఉక్కు కర్మాగారం

న్యాయ ప్రణాళికలో దక్షిణ రాష్ట్రాలలో సెలకోల్పు దలపెట్టుకున్న ఉక్కు కర్మాగారాన్ని ఎక్కడ నెలకొల్పాలనేది పెద్ద సమస్యయింది. దీన్ని ఎట్లా తేల్చాలో తెలియక కేంద్ర ఉక్కు, గనులమంత్రి సతమతమవుతున్నారు. ఈ మధ్య వారు చెబుతున్న మాటలనుబట్టిచూస్తే ఈ సమస్య ఎంత గందరగోళ పెడుతున్నదో విశదమవుతుంది. మొన్న మహబూబ్ నగర్ సభలో ఈ విషయంలో తాము చేతులు కడిగివేసుకుంటున్నట్లు మాట్లాడారు: (1) ప్రాజెక్టు నివేదికలు అందినతర్వాతే స్థల నిర్ణయం జరుగుతుంది. (2) మద్రాసు, మైసూరు, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రులు సమావేశమై ఈ వ్యవహారాన్ని తేల్చుకోగల్గితే మంచిది. ఇవి కొంతవరకు పరస్పర విరుద్ధంగా కన్పిస్తాయి. నివేదికలు సాంకేతికమైనటువంటివి; ముఖ్యమంత్రుల సమావేశంవంటి సన్నాహాలు రాజకీయాలకు సంబంధించి నటువంటివి. స్థలం నిర్ణయించే విషయం సాంకేతికమైనది; ఆ స్థలం బాగుపడగులుల్పి మరి ఒకటి ప్రధానం కాదనుకుంటే ముఖ్యమంత్రుల సమావేశమే అనవసరం; అట్లాగాక ఇందులో రాజకీయాలుకూడా వున్నాయనుకుంటే సాంకేతిక నివేదికల ప్రసక్తికి స్థానంలేదు. దేశ పరిస్థితులదృష్ట్యా, దక్షిణరాష్ట్రాల అభివృద్ధి వ్యవహారంలో కన్పిస్తున్న తారతమ్యాల దృష్ట్యా, ఇంకా ఇతర పరిస్థితులదృష్ట్యా జరగవలసిన నిర్ణయాన్ని వేరు మార్గాలకు నెట్టేస్తున్నారు.

దక్షిణ రాష్ట్రాలలో ఉక్కు కర్మాగారం స్థాపనకు మూడు స్థలాలు దర్పిలో వున్నాయి: (1) హోస్పేట ప్రాంతం; (2) సేలం ప్రాంతం; (3) విశాఖపట్నం ప్రాంతం. ఈ మూడింటిలోను రాజకీయాలు మొదలైనవి పెట్టుకోకుండా చూస్తే, విశాఖపట్నం ప్రాంతాన్ని మించిన ఉచితమైన ప్రాంతం ఇంకొకటి కన్పించదు. అందుకు కారణాలు అంతగా వివరించవలసిన పనిలేదు; ఆ ప్రాంతంలో బాగా పుష్కలంగా దొరుకుతుంది; మేలిరకం ఇనుము గనులు వున్నాయి; పెద్దలేవు అలు సమీపంలో వుంది. ఇవి అన్నీ అట్లా వుంచినా దక్షిణ రాష్ట్రాలలో పరిశ్రమలు ఎక్కువగా కేంద్రం నెలకొల్పిన ప్రాంతం ఆంధ్ర ప్రదేశ్ అవడం చేతకూడా ఈ కర్మాగారాన్ని ఆంధ్రలో నెలకొల్పవలసిన అవసరం కన్పిస్తుంది.

మంత్రి తమ ప్రసంగంలో బీహారు, పంజాబు ప్రస్తావనను తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ కు చిన్న పరిశ్రమలే గాని, పెద్ద పరిశ్రమలు అనవసరమన్నట్లు ఒక వాదాన్ని లేవదీయడం విచిత్రం. బీహారును ఎందుకు ఇక్కడ ఉదహరించాలి? మద్రాసును ఎందుకు ఉదహరించకూడదు? మద్రాసు రాష్ట్రంలో కేంద్రం భారీ పరిశ్రమలను కొన్నింటిని నెలకొల్పింది. అందువల్ల రాష్ట్రం తలసరి ఆదాయం పెరగలేదా? బీహారును తీసుకున్నా ఇప్పుడు ఈ కర్మాగారాలు పెట్టినప్పటి ఆదాయంతో పూర్వపు తలసరి సగటు ఆదాయాన్ని పోల్చి చూస్తే అది తగ్గిందా? పెరిగిందా? అదీగాక ఆ రాష్ట్రంలో తలసరి ఆదాయం తక్కువగా వున్నదనే అక్కడ భారీ పరిశ్రమలు పెడుతున్నారు. ఇది ప్రధాన కారణం కాకపోవచ్చు; కాని అసలు కారణాలలో ఒకటి.

ఇవి అన్నీ ఇట్లా వుంచి శ్రీసంజీవరెడ్డి చెప్పిన ముఖ్యమంత్రుల మంతనాల ప్రతిపాదనను అంగీకరించినా ఈ వ్యవహారం పరిష్కారమవుతుందా? సదిజలాల సమస్యను ఇదేవిధంగా పరిష్కరిద్దామని పెట్టుకునే నానా అభ్యంతరుచేశారు. ఇప్పుడిలా లేగి ఇటువంటి సూచనకు ఆమోదిస్తే అసలు ఈ ఉక్కు ఫ్యాక్టరీ ఆంధ్రప్రదేశ్ కు కాదు గదా ఏ రాష్ట్రానికీ ఎప్పటికీ రాదు. ఇందులో కేంద్రం తాలూకు బాధ్యత చిక్కుల్లో పడకుండా చేసుకుందామన్న తాపత్రయంతప్ప మరొకప్రయోజనం కన్పించదు.

ఇటువంటి కర్మాగారాల విషయంలో తగాదాలకు గురి అయ్యేవిధంగా ఆలోచన చేయడం మంచిదికాదు. ఉక్కు కర్మాగారం విషయంలో కేంద్రం ఆ తప్పుచేస్తున్నది. దక్షిణాదిలంతా "ఏక క్షేత్రం" అయినట్లు ఆలోచన జరుగుతున్నందువల్ల ఇటువంటి దోషం ప్రణాళికలలో సర్వత్రా గోచరమవుతున్నది. దక్షిణాదిని వున్న రాష్ట్రాలలో బాగా వెనుకబడివున్న రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్. వ్యవసాయికంగా సాధిస్తున్న అభివృద్ధిసంగతి అట్లా వుంచినా, పారిశ్రామికంగా ఈ రాష్ట్రాన్ని కేంద్రం ఎప్పుడూ చిన్నచూపే చూస్తున్నది. అందుచేత ఉక్కు కర్మాగారాన్ని ఇతర ప్రదేశాలలోకన్నా విశాఖపట్నందగ్గర స్థాపించడమే అన్ని విధాలా న్యాయం, ధర్మం అవుతుంది.

చైనా చేతుల్లో కీలుబొమ్మ

డా॥ హోచిమిన్‌పై లాడ్జి అభిప్రాయం

వాషింగ్టన్, ఆగస్టు 11: దక్షిణ వియత్నాంపై మరాక్రమణను ఆంతం చేయించడానికి ఉత్తర వియత్నాం నాయకుడు శ్రీ హో-చి-మిన్ నంసిద్ధుడైనా, చైనామాత్రం అయన్ను అట్లా చేయనీయదు అని శ్రీ హెన్రీ కాబట్ లాడ్జ్ నేడు పేర్కొన్నారు.

అమెరికా ప్రజాప్రతినిధులసభ తాలూకు విదేశ వ్యవహారాలసంఘంలో మాట్లాడివచ్చిన అవకాశం నిచ్చి అయన ఈ ప్రకటన చేశారు.

అధ్యక్షుడు శ్రీ జాన్‌సన్ అభ్యర్థనను మన్నించి దక్షిణ, తూర్పు ఆసియా దేశాలలో పర్యటనకు బయలుదేరుతున్నారు. అగ్నేయ ఆసియాలో అమెరికా విధానాన్ని గురించి అయన ఆ రాజ్యాల నాయకులకు వివరిస్తారు.

డా. హోచిమిన్‌ను గూర్చి మాట్లాడుతూ అయన స్వతంత్రుడుకాదని అన్నారు.

కాంగోలో విప్లవం

విదేశీ సహాయం లేకుండా షోంబే అణచివేస్తారట

లియోపాల్డ్‌విల్లే, ఆగస్టు 10: విదేశీ సహాయం లేకుండానే కాంగోలో విప్లవాన్ని అణచివేయగలనని ప్రధాని శ్రీ షోంబే నిన్న ఇచ్చట విలేకరులతో చెప్పారు.

"కాంగోలో శాంతి భద్రతలకోసం విదేశీ సహాయం ప్రమేయం నాకు అక్కరలేదు. కొద్దిరోజుల్లోనే పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు ప్రకటించగలను" అన్నారు.

పూర్వపు కటాంగా ప్రాంతం తాలూకు జనంలోంచి ఇప్పుడు కాంగో జాతీయ సైన్యంలో చేరినది. ఇప్పుడు శ్రీ షోంబే ఆధీనంలో 15 వేలమంది నమ్మకస్తులైన సైనికులు వున్నారు.

అయితే ఇప్పుడు శ్రీ షోంబే ఇట్లా అంటున్నా, స్టాన్లీవిల్లే నడిపియిన అనంతరం కాంగ్ ప్రభుత్వం విదేశీ సహాయాన్ని అర్థించడానికి ఆలోచన చేసివున్నట్లు పరిశీలకులు తెలియజేస్తున్నారు

మైసూరు మహారాష్ట్ర సరిహద్దులు

ముఖ్యమంత్రులతో శ్రీ నందా చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 10: శ్రీ నందా నేడు మైసూరు మహారాష్ట్ర సరిహద్దులపై దాన్నిగురించి ఆ ఉభయరాష్ట్రాల ముఖ్యమంత్రులతోను దాదాపు 3 గంటలపాటు మంతనాలు కొనసాగించారు.

ఈ మంతనాలలో మహారాష్ట్ర ముఖ్యమంత్రికి ఆ రాష్ట్రప్రముఖ్య ప్రధాన కార్యదర్శి, సహోయకులుగా పాల్గొన్నారు.

ఈ మూడుగంటల చర్చల అనంతరం ఉదయపుదర్శనం వాయిదా పడ్డాయి.

ఈ సంప్రదాయాలు సాగుతూవుండగానే శ్రీ నందా ప్రధానిదగ్గరకు వెళ్లివచ్చారు. అందువల్ల ఒక అరగంటపాటు మంతనాలు కాస్త అంతరాయం వాటిల్లింది.

మంత్రి తమ ప్రసంగంలో బీహారు, పంజాబు ప్రస్తావనను తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ కు చిన్న పరిశ్రమలే గాని, పెద్ద పరిశ్రమలు అనవసరమన్నట్లు ఒక వాదాన్ని లేవదీయడం విచిత్రం. బీహారును ఎందుకు ఇక్కడ ఉదహరించాలి? మద్రాసును ఎందుకు ఉదహరించకూడదు? మద్రాసు రాష్ట్రంలో కేంద్రం భారీ పరిశ్రమలను కొన్నింటిని నెలకొల్పింది. అందువల్ల రాష్ట్రం తలసరి ఆదాయం పెరగలేదా? బీహారును తీసుకున్నా ఇప్పుడు ఈ కర్మాగారాలు పెట్టినప్పటి ఆదాయంతో పూర్వపు తలసరి సగటు ఆదాయాన్ని పోల్చి చూస్తే అది తగ్గిందా? పెరిగిందా? అదీగాక ఆ రాష్ట్రంలో తలసరి ఆదాయం తక్కువగా వున్నదనే అక్కడ భారీ పరిశ్రమలు పెడుతున్నారు. ఇది ప్రధాన కారణం కాకపోవచ్చు; కాని అసలు కారణాలలో ఒకటి.

ఇవి అన్నీ ఇట్లా వుంచి శ్రీసంజీవరెడ్డి చెప్పిన ముఖ్యమంత్రుల మంతనాల ప్రతిపాదనను అంగీకరించినా ఈ వ్యవహారం పరిష్కారమవుతుందా? సదిజలాల సమస్యను ఇదేవిధంగా పరిష్కరిద్దామని పెట్టుకునే నానా అభ్యంతరుచేశారు. ఇప్పుడిలా లేగి ఇటువంటి సూచనకు ఆమోదిస్తే అసలు ఈ ఉక్కు ఫ్యాక్టరీ ఆంధ్రప్రదేశ్ కు కాదు గదా ఏ రాష్ట్రానికీ ఎప్పటికీ రాదు. ఇందులో కేంద్రం తాలూకు బాధ్యత చిక్కుల్లో పడకుండా చేసుకుందామన్న తాపత్రయంతప్ప మరొకప్రయోజనం కన్పించదు.

ఇటువంటి కర్మాగారాల విషయంలో తగాదాలకు గురి అయ్యేవిధంగా ఆలోచన చేయడం మంచిదికాదు. ఉక్కు కర్మాగారం విషయంలో కేంద్రం ఆ తప్పుచేస్తున్నది. దక్షిణాదిలంతా "ఏక క్షేత్రం" అయినట్లు ఆలోచన జరుగుతున్నందువల్ల ఇటువంటి దోషం ప్రణాళికలలో సర్వత్రా గోచరమవుతున్నది. దక్షిణాదిని వున్న రాష్ట్రాలలో బాగా వెనుకబడివున్న రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్. వ్యవసాయికంగా సాధిస్తున్న అభివృద్ధిసంగతి అట్లా వుంచినా, పారిశ్రామికంగా ఈ రాష్ట్రాన్ని కేంద్రం ఎప్పుడూ చిన్నచూపే చూస్తున్నది. అందుచేత ఉక్కు కర్మాగారాన్ని ఇతర ప్రదేశాలలోకన్నా విశాఖపట్నందగ్గర స్థాపించడమే అన్ని విధాలా న్యాయం, ధర్మం అవుతుంది.

కాకినాడ, మద్రాసుతీరాల మధ్య అగాధపుపాయలు

జలాంతర్గాముల ప్రయోగానికి వీలుగాఉన్నట్లు "ఐ. ఎన్. ఎస్. కృష్ణ" సర్వేలో వెల్లడి

మద్రాసు ఆగస్టు 10:

కాకినాడ, మద్రాసు తీరాలమధ్య సముద్రంలో లోతుగా చొచ్చుకొనివచ్చిన పాయలు ఉన్నట్లు జలాంతర్గాములు సుడింపటానికి అవి అనువుగా ఉన్నట్లు, సముద్రగర్భాన్ని పరిశోధించటానికి పూనుకున్న శాస్త్రజ్ఞుల బృందం నాయకుడు డా॥ ఎం. సుబ్బారావు వెల్లడించారు.

వీరు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో భూగర్భ శాస్త్ర విభాగంలో పని చేస్తున్నారు.

సముద్ర గర్భ పరిశోధన సమస్త విషయాల సాంకేతిక పరిశోధన సంస్థ (ఎర్నాకులం) భారత భూగర్భ పరిశీలన సంస్థలు తాలూకు శాస్త్రజ్ఞులు ఈ బృందంలో ఉన్నారు. భారత నౌకాబలానికి చెందిన ఐ.ఎన్.ఎస్. కృష్ణ మీద పయనిస్తూ నీటి పరిశోధన సాగిస్తున్నారు. ఈ నౌక నిన్ననే మద్రాసు హార్బర్‌కు చేరుకున్నది. మద్రాసులో ఒక వారంరోజులు ఉండగలదని తెలుస్తున్నది. ఐ.ఎన్.ఎస్. కృష్ణ ఇంతవరకు ఈ రకమైన పరిశోధనలను పసిఫిక్‌లోని విస్తరించింది. డా. సుబ్బారావు నాయకత్వంలో ఇప్పుడు బయలుదేరిన ఈ పరిశీలక బృందం పద్దెనిమిదవది. దేశం యొక్క తూర్పుకోస్తా వెంట భూగర్భపరిశీలనలను నిర్వహించటానికి ఇది ముఖ్యంగా కృషి చేస్తుంది.

ఈ పరిశోధనలో పాల్గొంటున్న శాస్త్రజ్ఞులు విశాఖపట్నంనుంచి మదరాసు వరకు గల సముద్రపు నేలను కప్పి ఉన్న వివిధ వస్తువులను మాదిరులను సేకరించారు. జలాంతర్గాముల ప్రయోగానికి అనువైన ఈ అగాధపుపాయ పాయలు చేపలకు ప్రధాన ఆవాసాలుగా తన్నట్లు భావించబడుతున్నవి. వీటినిగురించిజరుగనున్న తదుపరి దర్యాప్తులు మరి కొంత ముఖ్యమైన సమాచారాన్ని బహిర్గతం చేయవచ్చునని ఆశిస్తున్నారు. నదీ లోయల సముద్రాలతో విస్తరణలను కూడా అవి సూచించవచ్చునని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

వీరు కనిపెట్టిన అగాధపు పాయలలో పెన్న కృష్ణ, గోదావరి నదుల ముఖద్వారాల ప్రాంతాల్లో ఉన్న లోయలువలె విస్తీర్ణంగా పొడగట్టినట్లు తెలియవచ్చింది.

రష్యా నౌకలపై విమానాల గోల

అమెరికాకు ప్రావ్దా హెచ్చరిక

మాస్కో, ఆగస్టు 10: గత సోమవారం నాడు ఆధిక్షేపణ అందజేసిన అనంతరంగూడా అమెరికావిమానాలు రష్యా నౌకలపై క్రిందుగా ఎగురుతూ గోల చేస్తూనే వున్నాయని, ఈ రవుడీతనాన్ని వెంటనే ఆపివేయకపోతే సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక "ప్రావ్దా" అమెరికాను హెచ్చరించింది.

ఈ రకం సముద్రపు దొంగతనపద్ధతిని మానే రష్యా ప్రజలు చాలా ఆందోళన చెందుతున్నట్లుకూడా 'ప్రావ్దా' పేర్కొన్నది.

అమెరికా విమానాల ఇట్టిగోలకు గురయ్యే నౌకలను సదింటి దాకా "ప్రావ్దా" పేర్లలో సహా పేర్కొన్నది.

ఆగస్టు 8 న గూడా అమెరికా విమానాలు రష్యా నౌకలపై ప్రమోత చేసుకుంటూ ఎగిరినట్లు సోవియట్ రక్షణశాఖవారు ప్రకటించారు.

ఉత్తర వియత్నాంలో చైనా బలాలు

సైగాన్, ఆగస్టు 10: ఉత్తర వియత్నాంలో చైనాబలాలు విడిపివున్నట్లు దక్షిణ వియత్నాం ప్రధాని మేజర్-జనరల్ ఖాన్ నేడు వెల్లడించారు.

ఈ సైన్యం పెద్ద ఎత్తులోనే దిగిందన్నారు.

హోనాయ్‌లో చైనా తాలూకు 15 మిగ్‌విమానాలు వున్నట్లు గూడా అయన తెలియజేశారు.

వెర్రిబాగులవాళ్లు: తల్లులవయస్సు

కోపెన్‌హేగన్, ఆగస్టు 10: ఆడవారికి 37 సంవత్సరాల వయస్సు తర్వాత పిల్లలు పుట్టకపోతే ప్రపంచంలో జన్మిస్తున్న వెర్రిబాగులవాళ్ల సంఖ్య సగానికి సగం తగ్గుతుందని లండన్ విశ్వవిద్యాలయానికి చెందిన గ్యాల్టన్ ప్రయోగశాల అధినేత ప్రొఫెసర్ ఎల్.ఎస్.పెన్రోజ్ లభిప్రాయపడుతున్నారు.

మానసికమైన లోపాలకు సంబంధించిన ప్రపంచ వివరాలలో శ్రీ పెన్రోజ్ ఒకరు. 'మానసిక మాంద్యంపై శాస్త్ర పరిశీలనకు సంబంధించిన అంతర్జాతీయ మహాసభ' ప్రారంభోపన్యాసం ఇస్తూ ఆయన వెర్రిబాగులతనం నరేది పుట్టుకతో వచ్చే లోపమేఅయినా వారిలో సుమారు 70 శాతం మందికి, వారి తల్లుల వయస్సుకు సంబంధంఉన్నదనిచెప్పారు. 37వ జన్మదినోత్సవం తర్వాత తల్లులు పిల్లలను కనుకుండా ఉంటే పుట్టే పిల్లల సంఖ్య సగానికిసగం తగ్గుతుందని ఆయన చెప్పారు.

ఈ మహాసభ మొదట ఇక్కడి డెన్మార్క్‌రాజు ఇంగ్రిడ్ సమక్షంలో అధికారిత్వ ప్రారంభింపబడింది. ఇందులో 42 దేశాలకు చెందిన దాదాపు 700 మంది శాస్త్రజ్ఞులు పాల్గొంటున్నారు. వచ్చేవారం సభకు మామూలుగా ఉండని ఇట్టి రోగుల చికిత్సకు సంబంధించిన అన్ని అంశాలపై 170 పైచిలుకు విజ్ఞానపత్రాలు సమర్పించబడతాయి.

సామ్యవాదసమాజలక్ష్యంవైపు కాంగ్రెస్ పురోగమనం

సంస్థను విడిచి వెళ్లినవారు తిరిగి చేరుతున్నందుకు కామరాజ్ హర్షం

భోపాల్, ఆగస్టు 9: ప్రజాస్వామిక మార్గాలద్వారా దేశంలో సామ్యవాదాన్ని స్థాపించాలని వాంఛించేవారందరూ కాంగ్రెస్‌ను పటిష్ఠంచేయవలసి ఉన్నదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఉద్బోధించారు.

సామ్యవాదసమాజ లక్ష్యాన్ని సాధించేందుకు యిది అవసరమన్నారు.

చరఖామీద ఆధారపడిన లక్షలాది బీద గ్రామీణులకు ప్రత్యామ్నాయాన్ను, సహాయకరంగాను ఉండేటట్లు ఖాదీని విస్తారంగా ఉపయోగించవలసినదిగా, ఖాదీ గ్రామోద్యోగ భవన్‌కు ప్రారంభోత్సవం జరుపుతూ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

స్థానికసమస్యా, కాంగ్రెస్ అధ్యక్షుడు ఉద్బోధించారు.

సామ్యవాద సమాజ లక్ష్యాన్ని సాధించేందుకు యిది అవసరమన్నారు.

చరఖామీద ఆధారపడిన లక్షలాది బీద గ్రామీణులకు ప్రత్యామ్నాయాన్ను, సహాయకరంగాను ఉండేటట్లు ఖాదీని విస్తారంగా ఉపయోగించవలసినదిగా, ఖాదీ గ్రామోద్యోగ భవన్‌కు ప్రారంభోత్సవం జరుపుతూ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

ముగ్గురు రక్షక పోలీసుల వధ: మూడు గ్రామాలు విధ్వంసం

నాగవిద్రోహుల ఘాతుకచర్యలు

విబంధ దేశాలలో స్వరణ్ సింగ్ యాత్ర

అక్టోబరులోగా పూర్తి కావాలని ఆలోచన

న్యూఢిల్లీ, ఆగస్టు 10: భారత విదేశాంగమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ త్వరలో సింహళం, బర్మా, నేపాల్, ఆఫ్‌గనిస్తాన్‌లలో పర్యటనకు పూనుకోవచ్చునని తెలియవస్తున్నది.

విదేశాంగమంత్రి పదవిలోకి వచ్చిన అనంతరం నుంచీ గూడా శ్రీ స్వరణ్ సింగ్ భారత్‌కు ఇరుగుపొరుగున వున్న రాజ్యాలలో నాయకులతో ముఖాముఖి పరిచయం ఏర్పాటు చేసుకోవడం గురించి ఆలోచన చేస్తున్నారు. ఈ దేశాల నాయకులతో అన్ని సమస్యలను గురించి, ముఖ్యంగా ఇండో-చైనా సమస్య, విబంధరాజ్యాల సభ, అఫ్రోషియా రాజ్యాల సభ మొదలైన విషయాలనుగూర్చి అయన ఈ పర్యటనలో చర్చించగలరు.

సింహళంలో శ్రీమతి భండారనాయకే సింగ్ భారతీయుల సమస్యను గురించి గూడా చర్చించగలరని తెలుస్తున్నది.

ఇప్పుడు భారత విదేశాంగశాఖవారు ఈ దేశాలలో ఈ పర్యటనను గురించి, అందుకు అనువైన తేదీలను గురించి ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తున్నారు. అక్టోబరులోగా ఈ పర్యటన పూర్తి కావడం అవసరమని ఇక్కడ భావించబడుతున్నది.

గవర్నర్‌కు శ్యామారావు హామీ

హైదరాబాదు, ఆగస్టు 10: హైదరాబాదు మేయరు శ్రీ శ్యామారావు నేడు గవర్నర్ శ్రీ పట్టంతానుపిళ్లను కలుసుకొని అయనలో కొంతసేపు గడిపారు.

ఈ సందర్భంలో గవర్నరు శ్రీ తాను పిళ్లై మేయరు శ్రీ శ్యామారావును నగరంలో ప్రతిపక్షాలను తన్నిళ్లి యాత్రలు చేయవలసిందని, జంటనగరాలు పరిశుభ్రంగా వుండేట్లు చూడవలసిందని కోరినట్లు తెలుస్తున్నది.

తాను నగరంలో ప్రతిపక్ష అధికారులను, అనధికారులను వెంటబెట్టుకొని కొన్ని ప్రాంతాల చొప్పున ఒకటికి యాత్రలు చేయదలుచుకున్నానని. పారిశుద్ధ్య సిబ్బందిని పెంచుదామని అనుకుంటున్నానని మేయరు గవర్నర్‌కు చెప్పినట్లు తెలుస్తున్నది.

జంటనగరాలలో ఆహార పరిస్థితిని గూర్చి చర్చించేందుకుగాను మేయరు శ్రీ శ్యామారావు ఆగస్టు 19 న జి.ఎల్.బాడీ అత్యవసర సమావేశాన్ని గారుపురున్నారు.

విద్యార్థులలో క్రమశిక్షణ ఆవశ్యకత

సంజీవరెడ్డి ఉద్బోధ: ఆటపాటల పోటీలలో నెగ్గినవారికి బహుమతులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 10: కేంద్ర ఉక్కు ఉక్కు గనుల శాఖామంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్నరాత్రి సాలార్‌జంగ్‌మ్యూజియంలో యువజన కాంగ్రెసు ఉత్సవాల సందర్భాన జరిగిన ఆటపాటల పోటీలలో నెగ్గిన విద్యార్థులకు బహుమతులు పంచి పెడుతూ సామ్యవాద వ్యవస్థాపన మన లక్ష్యంగావాలని, క్రమశిక్షణకు పేరు గాంచిన ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు ఆ కీర్తిప్రతిష్ఠలను ఇతోధికంగా జనుమడింప జేయుకోవాలని కోరారు. సమావేశానికి ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పి. గోవర్ధనరెడ్డి నాయకులకు స్వాగతమిస్తూ పుష్పమాలలు సమర్పించారు. ఆంధ్రప్రదేశ్‌ని పరిపాలన నాయకులు శ్రీ బ్రహ్మానందరెడ్డికి వచ్చగించి కేంద్రానికి వెళ్లినందుకు శ్రీ సంజీవరెడ్డిని అభినందించారు. నాయకులు యువజనులు: ప్రోత్సాహమిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆగస్టు 9వ తేదీకి భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో ప్రత్యేక, విశిష్టత వున్నదని, 1942లో ఈ తేదీన గాంధీజీ భారతదేశాన్నుంచి బ్రిటిష్‌వారు వెళ్లి పోవాలనే నినాదాన్ని ఇచ్చిన రోజుని, తదనుగుణంగానడచే 'భారతీయులే' అక్షేత్ర త్యాగ యుగపర్వ కారాగార క్లేశములు అనుభవించి స్వరాజ్యాన్ని సాధించుకున్నారని, ఈ ఉద్యమంలో విద్యార్థులు యువజనులు, నిర్భయంగాపాల్గొన్నారని పేర్కొన్నారు. ఇట్టి పవిత్ర దినమున భారతీయులు అందరూ ప్రజాసేవకు దేశాభ్యుదయ కృషికి తమ జీవితాలు పునః అంకితం చేసి ఆత్మ పరిశీలన చేసుకోవలసి వుంటుందన్నారు. విద్యార్థులు స్వతంత్ర సమరంలో ఆదర్శవంతులై అభినివేశాలను ప్రదర్శించి వున్నారని ఇప్పుడు స్వరాజ్యం విద్యాక్షేత్రంలో పటిష్ఠపరచడం క్రమశిక్షణతో మెలగడమే మన దేశానికి చేయగలిగిన సేవ అన్నారు. శీలాన్ని, పరిత్యాగాన్ని, దక్కగా రీర్చి దిద్దుకుంటూ ఉత్తములయిన పౌరులుగా గుణవంతులైన యువకులుగా పరిణమించిన నాడే కీ. శే. నెహ్రూ మనోభిలషిస్తుందనీ అన్నారు. శిక్షణ దక్కనిదక్కని అధ్యాపకుడ్నీ, ఆయుధాలు కూడా మంచి అధ్యాపకులనీ తెప్పారు.

రాష్ట్రానికి ఎంతో సేవ తగిన శ్రీ సంజీవరెడ్డికి పదోత్తర మంచిన బాధ్యతలు నేర్పడ నాయకులు వప్పగించారని, వారికి వప్పగించిన శాఖయే ఒక సామ్యాం అవలంబిస్తుందని బ్రహ్మానందరెడ్డి అన్నారు. వారు ఆంధ్రప్రదేశ్ యొక్క శ్రేయస్సునే గాక దేశమంతటి శ్రేయస్సును దృష్టిలో వుంచుకుని వ్యవహరింప గలరని చెప్పారు. యువ జనులు మనసా వాచా, కర్మణా, కులమత భేదం లేకుండా దేశ శ్రేయస్సు కోసమే పాటుపడాలని సూచించారు.

శ్రీ సంజీవరెడ్డి ఆగస్టు 9వ తేదీకి వున్న ప్రాధాన్యాన్ని శ్రీరాజు మహిని, శ్రీ కృష్ణస్వామి, పంటి పర్వదినాలలో పాలుగొన్నా గాంధీజీ ఇచ్చిన 'క్విట్ ఇండియా' మంత్రం వలనే భారతీయులు స్వేచ్ఛగా వాయువులు పీలుస్తున్నారన్నారు. వారింకా ఇలా అన్నారు.

ఆనాడు ప్రజలలో వుండిన ఉద్రేకం, ఉద్వేగం, మాకు తెలియక పోలేదు. స్వరాజ్యం రావడంతో పని అయి పోలేదు. సామ్యవాద వ్యవస్థాపన జరగాలి. నెహ్రూ మనకు ఆకార్య క్రమాన్ని ఇచ్చి పోయారు. ఆ లక్ష్యాన్ని సాధించాలి. ఆంధ్రప్రదేశ్ శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వంలో నిశితంగా ముందడుగు వేయాలి."

శ్రీ ప్రభాకరరెడ్డి అభినందనలు తెలిపారు. సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.

ఉత్తర వియత్నాంలో నాగ విద్రోహులు

కోహిమా, ఆగస్టు 10: నాగరాష్ట్రంలో యుమెన్‌సాంగ్ ప్రాంతంలో నాగ నిర్దోహులు ఒక రక్షకదళంపై హఠాత్తుగా దాడిచేసి ముగ్గురు పోలీసులను ఎత్తిచంపినట్లు నేడక్కడికి అందిన ఒకవార్తనుబట్టి తెలియవచ్చింది. ఈ సంఘటన క్రిందటివారం జరిగింది.

రక్షకబలం తాలూకు ఒక స్టెన్ తుపాకి గూడా విద్రోహులు ఎత్తుకుపోయారు.

ఇదిలా ఉండగా గతవారం కోహిమాజిల్లాలో చేక్‌సాంగ్ ప్రాంతంలోని మూడు గ్రామాల్లో నాగ దౌర్జన్యవాదులు జరిపిన దహనకాండను గురించి దర్యాప్తు జరిపిన కోహిమా డిప్యూటీ కమిషనర్, నాగరాష్ట్ర ప్రభుత్వానికి చెందిన తదితర ఉద్యోగులు, నేడక్కడికి తిరిగి వచ్చారు.

ఈ ఉద్యోగ బృందం తిరిగి వస్తూ ఉండగా కోహిమాకు 14 మైళ్ల దూరంలో మరొక దురంతం జరిగింది. ఒక పెద్ద కొండరాయి దొర్లుకుంటూ వచ్చి, ఒకజీపుమీద పడగా యిద్దరు పోలీసులు మరణించారు.

ముగ్గురు నాగవిద్రోహుల శరణాగతి

అజ్ఞాతంగా ఉన్నముగ్గురు నాగులు, నేడు మోకాక్ చుంగ్‌జిల్లాలో పలాకావద్ద జస్ హెడ్‌క్వార్టర్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవ్ ముందుకువచ్చి శరణుపేదామ.

కృష్ణా డెల్టా ఆయకట్టు: —నేటి శోచనీయస్థితి

కృష్ణా ఆయకట్టుకు ఆరు అడుగుల తలుపులు పెట్టక పూర్వం ఏటేటా ఎకరాలు సాగుచేయడానికి అనువుగా కృష్ణాడెల్టా కాల్వలకు హెడ్‌స్లూయిస్‌లు (కాలువల మొగలోని తూములు) వెర్క, ద్రాపులు వగైరాలు నిర్మాణం చేశారు. ఈ నాడు ఆయకట్టు 12 లక్షల ఎకరాలకు పెరిగినా ఇవన్నీ యథాతథంగానే ఉన్నాయి. పెరిగిన ఆయకట్టుకు తగినట్లుగా

శ్రీ పర్వతనేని బసవశంకరరావు

వానిని పెంచలేదు. దానివలితంగా మొత్తం ఆయకట్టుకు సకాలంలో నీటి సప్లయి జరగడం లేదు.

12 లక్షల ఎకరాల సాగుకు వీలుగా 10 అడుగుల తలుపులు కృష్ణా బ్యారేజీకి ఆమర్చి నీటి సప్లయిలు చేయగలమని రాష్ట్ర ప్రభుత్వంవారు, పి.డబ్ల్యూ.డి అధికారులు చెబుతూ వచ్చారు. కాని ఆచరణలో ఇలా జరగడం లేదు. ఉదాహరణకు కృష్ణా ఈస్టర్న్ డెల్టా హెడ్ స్లూయిస్ 11000 నుంచి 12000 క్యూసెక్కుల నీరు సప్లయి చేయగలదని మాట వరసకు చెబుతున్నారు కాని, ఈస్టర్న్‌డెల్టా మెయిన్ కాల్వలో వాలుగైదు అడుగులోతు పూడిక పెక్కు సంవత్సరాలుగా ఏర్పడి ఉన్నందున నీరు చెబుతున్నంతగా నీటి సప్లయి జరగడం లేదని రైతులకు అనుభవం మీద తెలుసు.

కాల్వల ద్వారా సప్లయిలకు వేసిన డిజైన్ వర్షపు నీరు సూటికి 40 వంతులకు, గడి జలాలు సూటికి 60 వంతులకు అని చెబుతున్నారు. ఈ సూత్రాన్ని అనుసరించినందువలనే ఈ కాల్వ హెడ్‌స్లూయిస్‌లు వగైరాలు సూటిగ్గ

యువకులను కాంగ్రెస్‌లో చేర్చేయత్నం అవసరం

ప్రదేశ్ కాంగ్రెస్ నూతన అధ్యక్షుని సలహా

హైదరాబాద్, ఆగస్టు 10:

ప్రజల సమన్వయాలను పరిష్కరించడములో ప్రభుత్వము, కాంగ్రెసుసంస్థ సమన్వయముగా కలిసి పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడవదానికి ఏకగ్రీవముగా ఎన్నికైన శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి తమనుగూర్చి చేసిన ప్రశంసలకు సమాధానముగా చెప్పారు.

శ్రీ తిమ్మారెడ్డి ఇంకా ఇల్లా చెప్పారు: రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షులుగా ఏకగ్రీవముగా ఎన్నుకున్నందుకు మీ అందరికీ కృతజ్ఞతాపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ పదవిని అలంకరించేటంత వయస్సు, అనుభవము, ఆలోచనలు ఇంకా నాకు వాటంతటమే కొంతకాలముపోయాక, జతే బాగుంటుందేమో అనుకున్నాను. కాని సోదరులు శ్రీ సంజీవరెడ్డి, శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఇతరులు ప్రస్తుత పరిస్థితులలో మీరే వుండటం అవసరమని ఈ పదవిలో వుండమన్నారు. ఇంతకన్న చిన్నపదవిలో వుంటే సుఖంగా వుంటుందనుకున్నాను."

శ్రీ బెజవాడ గోపాలరెడ్డి: ఇంతకన్న చిన్నది ఏమీలేదు.

శ్రీ తిమ్మారెడ్డి: "మూడు నెలలముందు ఈపదవి నేను నిర్వహించాలని స్నేహితులతో సమాలోచనచేసి నిర్ణయం చేశారు. ఈ పనికి నన్ను నియోగించడము జరిగింది. వెనక్కు తిరిగి చూచుకుంటే ఎక్కడి ప్రకాశం, కొండవెంకటప్పయ్య, నాగేశ్వరరావు, వట్టా బి, గోపాలరెడ్డి, సంజీవరెడ్డి ప్రభృతులు అలంకరించిన ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవిని నిర్వహించడము నాకు చేతనవుతుందా అనే భయం వున్నది. నీకు భయంలేదు మేమంతా వున్నామని శ్రీ సంజీవరెడ్డి అభయమిచ్చారు. మనది రైతాంగదేశము నీవుపుంటే మంచిదని పట్టుబట్టారు. ఇంత ఆదుసరదును ముందుకైతే వుండదేమోనని ఏకగ్రీవముగా వచ్చిన ఈ పదవికి వప్పుకున్నాను.

గత 15, 16 సంవత్సరాలుగా యువకులను కాంగ్రెసులోకి తీసుకొని రావడానికి పెద్ద ప్రయత్నాలు జరుగలేదు. రెండుమూడేళ్లలో రెండు మూడువేలమంది యువకులను శిక్షణాయుతులుగా చేయాలనివుంది. ఇప్పుడు ప్రతి గ్రామంలో పదుపుకున్నవారు దొరుకుతున్నారు. శిక్షణలేనివారు వున్నంతవరకు అవకాశవాదము పెరుగుతుంది. త్యాగశీలముగా వచ్చిన స్వరాజ్యములో దారిద్ర్యాన్ని, నిరక్షరాస్యతను నిర్మూలించడానికి మనము దీక్షతో పనిచేయాలి.

మనకు తిండికొరత సమస్య ఒకటి ఉత్పన్నమైంది. ఈ సమస్య పరిష్కారములో కేంద్ర రాష్ట్రప్రభుత్వాలకు కాంగ్రెసు కార్యకర్తలంతా సంపూర్ణమైన సహకారాన్ని ఇవ్వాలి. గౌరవరెడ్డి గారివంటి పెద్దబ్బవాడుంటే గ్రామాల్లో తిరిగి ఎంత కార్యక్రమాన్ని అయినా నిర్వహించగలమనే నిశ్చయము నాకు వుంది. ప్రజలు పన్నులు రూపములో ఇవ్వవలసిన డబ్బు ఎల్లా వినియోగము అవుతోందో 15, 16 ఏండ్లుగా జరిగిన కృషిని బట్టి దివ్యంగా చెప్పవచ్చు.

కార్యక్రమం హెచ్చుగా వున్నందున ప్రజల సమస్యలను చర్చించుటకు అవకాశం లభించలేదు. రెండు, మూడు మాసాల్లో మళ్లీ సమావేశమై అప్పుడువివరంగా చర్చించవచ్చు.

ప్రతిపక్షాలు కాంగ్రెసును తోసివేయాలని అనుకుంటున్నాయి. ప్రజలకు సత్యాన్ని ఆంధ్రజేయాలి.

"దక్షిణదేశములో నదీజలాలన్ని వినియోగము అయిపోయాయి గనుక భూగర్భములోవున్న నీటిని పైకితేవడానికి పథకాలు ఇస్తే డబ్బు విషయమై ఆలోచిస్తామని శ్రీ కృష్ణమాచారి హామీఇచ్చారు. మనకు వున్నంలోనూ నీళ్లు వున్నాయి. విద్యుచ్ఛక్తి ఇస్తే ఆ పథకాల అమలుకు డబ్బు ఇస్తే, అనేక మధ్యతరహా, చిన్నతరహా ప్రాజెక్టులు అనేకము వస్తాయి. ఇది మెట్టభూములకు చాలా ఉపయోగం. ఆహార సమస్యలో అహోరాత్రాలు కష్టపడుతూ అయ్యాయి, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు ప్రజలు సంపూర్ణ సహకారము ఇస్తే ఇదొక సమస్యకాదు. నల్లమందు ప్రజలకుకూడా వివిధంగా రూపాందాలో మనమంతా ప్రకాశముగా ఆలోచించి సలహాలు ఇస్తే దానివి దివ్యంగా కొనసాగించే అవకాశము వుంది.

1913 లో ఆంధ్రరాష్ట్రోద్యమాన్ని ఆలోచనలు చేశారు. ఇప్పుడు మనము 1964 లో వున్నాం. ఇది ఆంధ్రకు స్వర్ణోత్సవము. ఇది మనకు పవిత్రమైన సంవత్సరం. గుంటూరులో అక్టోబరులో అఖిలభారత కాంగ్రెసు సమావేశము జరుగనున్నది. తగు ఏర్పాట్లుగూర్చి ఇప్పటినుంచి ఆలోచించాలి, శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ అంబటి వెంకట్రాయయ్య అందుకు తగిన ఏర్పాట్లు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ సమావేశాన్ని జయప్రదముచేసే బాధ్యత కాంగ్రెసు కార్యకర్తలందరిపైన వున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో ఐక్యత సాధించవలిగాం. శ్రీ సంజీవరెడ్డి, శ్రీ బ్రహ్మానందరెడ్డి అందరిని పిలిచి దానిని సాధించారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి ఒక కొత్త వాతావరణాన్ని ఏర్పాటు చేశారు. ఢిల్లీలో ఏదో మరమ్మతు చేస్తాం అంటున్నారు. మనము ఇక్కడ ఆదర్శముగా ఐక్యతను చూపుదాము.

మనము కష్టకాలంలోవున్నాం. ఇది ఏమారి వుండనలసిన సమయంకాదు. ప్రభుత్వాన్నిగాని మరెవ్వరినిగాని నిందించవలసిన సమయం గాదు. పంట కోతకువస్తుంటే ఎండవస్తుందా వానవస్తుందా అనే కైతువటదాన వున్నాము. తుఃఖాధ్యత నొప్పైనడింది. ఏడాదిలో చేసు పనిని రేయింబవళ్లుపని చూసుకుంటున్నాను. మీ సభాకారణమందలు పుడతగలవనే ధీమాతో ముందుకువచ్చాను మీరు నాకు చూపిన అభిమానమునకు ప్రేమకు మరొకసారి నమస్కారాలు తెలుపుతున్నాను.

హనుమాన్ జంక్షన్‌లో కలరా : స్త్రీ మృతి

హనుమాన్ జంక్షన్, ఆగస్టు 11: ఈ నెల మొదటివారంలో కలరా సోకి ఇక్కడ అప్పనీడు జంక్షన్ ప్రాంతంలో ఒకస్త్రీ మరణించినది. మరో ముగ్గురికికూడా కలరా సోకినట్లు తెలిసింది.

నూజివీడు ఆరోగ్య శాఖాధికారి వచ్చి, కలరా నిరోధక మందులువేశారు. పశ్చిమ గోదావరి జిల్లామండి ఆరోగ్య శాఖాధికారులు నిన్నటికికూడా రాలేదు. పరిధులవెంట నున్నం చల్లించడము ఎంతైనా అవసరమని ప్రజలు భావిస్తున్నారు.

పంజాబులో 60 లక్షల ఎకరాలు జలమయం

చండీఘర్, ఆగస్టు 10: పంజాబ్‌లో సేద్యంచేయబడిన మొత్తం భూమిలో సగభాగం జలమయమై పోగా ప్రమాదం ఏర్పడ్డదని ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్ నేడు ఇలో భరుల గోష్ఠిలో పేర్కొన్నారు.

60 లక్షల ఎకరాల భూమి మీద నీరు నిలిచి ఉన్నట్లు ఆయన చెప్పారు.

అవదను ఇడపటానికి రు 70 కోట్లు కావలసి ఉంటుందన్నారు.

క్లిష్టస్థితి భావ ఐక్యత అవసరం

సంజీవయ్య ఉద్బోధ : కలకత్తా ఆంధ్రుల సన్మానం

కలకత్తా, ఆగస్టు 10: దేశం అతికిష్టమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నదని, అందువల్ల ఇప్పుడు ప్రజలలో భావైక్యత అత్యవసరమని కేంద్ర కార్మికమంత్రి శ్రీ సంజీవయ్య నిన్న ఇచ్చట ఉద్ఘాటించారు.

ఉత్తర పరిషద్దులలో చైనా సైన్యాల కేంద్రీకరణాన్నిగూర్చి ప్రస్తావించి, దేశం యొక్క రక్షణకోసం భద్రతకోసం ఎటువంటి త్యాగాలైనా చేయడానికి సిద్ధం కావలసిందని ఆయన ప్రజలను ఉద్బోధించారు.

కలకత్తాలోను, కలకత్తా పరిసరాలలోను వున్న తెలుగు ప్రజలు, తెలుగు సంస్థలు శ్రీ సంజీవయ్యకు నిన్న సన్మానం చేశాయి. దాదాపు 50 సంస్థలదాకా ఇందులో పాలొన్నాయి.

తమ తమ వర్గాల అభివృద్ధికి ఇటువంటి సంస్థలు కృషిచేస్తూ, పుంటటం సబబే అయినా, ఇందులో సహనం, పరస్పర అవగాహనం అవసరమని శ్రీ సంజీవయ్య ఈ సందర్భంలో ప్రదర్శించబడిన సన్మానపత్రానికి సమాధానంగా పేర్కొన్నారు.

కలకత్తాలోవున్న ఆంధ్రులు, రాష్ట్రప్రజలతో సన్నిహిత సంబంధాలను ఏర్పాటు చేసుకోవాలని ఉద్బోధించారు.

ఈ సందర్భంలో శ్రీ సంజీవయ్య 'విశాంకలకత్తా ఆంధ్ర సమితి"కి ప్రారంభోత్సవం చేశారు. పశ్చిమ బెంగాల్ కార్మికమంత్రి శ్రీ బి. ఎన్. నవార్ ఈ సన్మాన సభకు అధ్యక్షత వహించారు.

ఎగ్జిబిషన్ క్లబ్‌లో విందు

హైదరాబాదు, ఆగస్టు 10: ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు సంఘం ఇవాళ మధ్యాహ్నం కేంద్ర ఉక్కుగనులమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, పరిషత్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి గౌరవార్థం ఎగ్జిబిషన్ క్లబ్‌లో విందుచేశారు.

సభ్యతతో మెలగి రష్యాన్ని ఆదర్శప్రాయంగా ఉంచాలి

హైదరాబాదు సహకారసంస్థల సన్మాన సభలో శ్రీ సంజీవరెడ్డి ఆకాంక్ష

(ఆంధ్రపత్రిక విలేకరి) హైదరాబాదు, ఆగస్టు 10:

"మన రాష్ట్రంలో కావలసినది సభ్యత, సభ్యత, సభ్యత. మీరంతా సభ్యతగాఉంటే కేంద్రంలో నాకు పనిగుబలం అంత బలం ఉంటుంది. ఇదివరకువలెనే ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకుగూడా ఆదర్శరాష్ట్రంగా ఉన్నది అనే పేరును మీరు నిలబెడతారని విశ్వసిస్తున్నాను"అని కేంద్ర ఉక్కుగనుల శాఖామంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్నరాత్రి కిషన్ ప్రసాద్ హాల్లో సహకారసంస్థలు, సహకారవాదులు యిచ్చిన సత్కారానికి సమాధానంగా మాట్లాడుతూ చెప్పారు. సమావేశానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

సహకార సంస్థల తరపున శ్రీ సంజీవరెడ్డి, బ్రహ్మానందరెడ్డి గారలకు పుష్పమాలలుసమర్పించబడినవి. కేంద్ర మంత్రి శ్రీ సంజీవరెడ్డి దేశానికి చేసిన సేవలప్రస్తుతిస్తూ, ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పరిపాలనను సంస్తుతిస్తూ హైదరాబాదు కేంద్ర సహకార సంఘ సంస్థ పక్షాన వ్రాసిన సన్మాన పత్రాన్ని సంస్థ అధ్యక్షులు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ పదవి కేంద్ర మంత్రికి సమర్పించారు. శ్రీ మాధవరావు అన్వారీ శ్రీ సంజీవరెడ్డి దేశ సేవను శ్లాఘిస్తూ ప్రసంగించారు. కేంద్ర మంత్రి శ్రీ సంజీవరెడ్డి కీర్తి శేషులు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ తైలవర్ణ చిత్ర పటాన్ని ఆవిష్కరించారు.

ముఖ్య మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆంధ్రుల ప్రియతమ నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి సుముఖ్యమంత్రిగా తమిన అమోఘమైన సేవను ప్రశంసిస్తూ, వారి సేవను ప్రతిఫలంగా అఖిల భారత రంగంలో సేవ జేయడానికి ముందు కాంగ్రెసు అధ్యక్షులుగాను తర్వాత కేంద్ర మంత్రి మండలిలో సభ్యుడుగాను అవకాశం వచ్చిందని చెప్పారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:— వారి పదవిని పట్టుదలతో దక్షతతో, దీక్షతో నిర్వహించాలని కోరుతున్నాను. ఆంధ్ర ప్రజల శ్రేయస్సు శ్రీ సంజీవరెడ్డిగారి మనస్సులో ఉంటుంది. భారత దేశమంతా సక్రమంగా బాగుపడాలని ఆయన ధ్యేయం. శ్రీ నెహ్రూ 17, 18 ఏండ్లుగా వారిని అభిమానంతో తమ బిడ్డను చూచుకున్నట్లు చూచుకున్నారు. ఆ ఇద్దరూ నెహ్రూ చిత్రపటాన్ని ఆవిష్కరించడం సంతోషించదగినది."

కేంద్రమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రశంసలకు సమాధానంగా ఇలా చెప్పారు:— "శ్రీ కొండాలక్ష్మణ్ చెప్పిన మాటలు అభిమానం, ప్రేమతో కూడినవి. అందుకు నా ధన్యవాదాలు చెబుతున్నాను. దేశ కోసేది ఏమీ లేదు. రాష్ట్రంలో ఉన్నా, ఢిల్లీలో ఉన్నా, ఉద్యోగంలో ఉన్నా, ఉద్యోగంలో లేకపోయినా మీ అభిమానాన్ని కోరుతున్నాను. ప్రజల అభిమానమే బలాన్ని ఇస్తుంది. అధికారం ఇవ్వదు. ఆంధ్రప్రదేశ్ నా ఎడ ఇనుపచిన ఆదరించి ఎంతో ఎక్కువ అయినదని పిస్తున్నది. మన నాయకుడు మనము పిలిచి పోయాడు. నాకు ఇప్పుడు వప్పజెప్పబడిన పని కష్టమైన పనే. తెలిసినపని కాదు. దీనిని అవగాహన తీసుకోవటానికి ప్రయత్నిస్తూ ఉన్నాను. రెండేళ్లలో మూడేళ్లలో ఈ శాఖను శక్తివంతంగా, చురుకుగా నిస్పహింతి బలం నాకు కలిగితే సంతోషిస్తాను.

"శ్రీ నెహ్రూ జీవించి ఉన్నప్పుడు అందరి భారం ఆయన పైనే వేశారు. నా ప్రజలే నాయకుడిని నిర్ణయిస్తారని ఆయన అన్నాడు. ఆ ప్రకారమే శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని మనం ప్రధాన మంత్రిగా చేసుకున్నాం. గండం దాటుకున్నాం. ఇది తాత్కాలికమే కాకూడదు. కొట్టలేంగా గడచాన్ని జాగాటగలగాలి. ధరలు పెచ్చి ఉన్నాయి. దాని కోసం సత్యాగ్రహాలు, ప్రదర్శనలు చేస్తే తగ్గుతాయా? సభ్యతతో ఈ సమస్య పరిష్కారానికి కృషి చేయాలి. అప్పుడే మనం ప్రభుత్వానికి బలం ఇచ్చిన వాళ్ళం అవుతాం. మనం మశిక్షితులైన సైనికులుగా మెలగాలి.

"ఆంధ్ర రాష్ట్రం అదే దారిలో నడుస్తున్నందుకు నేను గర్వంగా చెప్పగలుగుతూ ఉంటాను. ఉన్నతమైన, ఆదర్శప్రాయమైన ఐక్యత, సభ్యత అవసరం. కలిసి పని చెయ్యాలి. ఎవ్వరూ నష్టపడవలసిన అవసరం లేదు. ఒక కమిటీ సభ్యుడిని చేయడానికో, ఏదోపదవులు ఎవరికో కట్టబెట్టడానికి కాదు. ఈ పదవులు ప్రజలందరికీ మేలు చేయడానికి ఈ కార్యంలో ప్రభుత్వాన్ని బలపరచాలి.

"భారత దేశంలోని రాష్ట్రాలలో ఆంధ్ర రాష్ట్రం ఒక గొప్ప రాష్ట్రం. అది ఆదర్శప్రాయంగా ఉండాలనే నా ఆశ. భారత దేశ రాజకీయాల విషయంలో మంత్రి పదవులు కాదు ముఖ్యం. మనలో సభ్యతే మన గౌరవాన్ని బలాన్ని పెంచుతుంది. మనకు ప్రత్యేకత ఉన్నది. బాధ్యత ఎక్కువగా ఉంది. ధరలు తగ్గించాలి. ప్రాజెక్టులు కట్టాలి. తెలివైన పిల్లలకు సౌకర్యాలు చెయ్యాలి. 50 ఏండ్లలో స్వేచ్ఛను సాధించిన రష్యాలో ఇంకా సాధించాల్సినది ఎంతో ఉంటే 18 ఏళ్ళలో మనం సాధించలేదు అంటే భాష్యం కాదు. మనకు ఉన్న డబ్బు మనకు తెలుసు. ఉన్న పనికి లోబడి చేసుకోవాలి. దేశాభ్యుదయాన్ని క్రమానుగతంగా మెట్టుపై మెట్టు సాధించాలి. ఈ కార్యంలో మన ప్రభుత్వాన్ని బల పరచాలి. ప్రభుత్వాన్ని బలపరుస్తే మనని మనం బలపరచుకున్నట్టే."

శ్రీ జి. వెంకటస్వామి అభినందనలు తెల్పారు.

టర్కీ సైప్రస్‌ల సమ్మతి

(1 వ పేజీ తరువాయి)

జరిగిందని, పొరపాటుపడడానికి కావాలని ఉల్లంఘించటం జరగలేదని నమ్మకంలో చాలా మందికి సమాచారం అందినది.

నికోసియానుంచి వస్తున్నవారు మనుషులే యుద్ధవిరమణ జరిగి. శాంతి ఏర్పడినట్లు కనిపిస్తోంది. ఇటు సమాఖ్యతులతోనూ, ఇటు మకారియోస్ పక్షపాతులగానూ నుండగి విశ్వాసి అంగీకరించిన తర్వాత సైప్రస్‌లో పోరాటాలు గానీ, ఆ దిశగా విమానాదాడులుగానీ జరిగినట్లు వార్తలేమీరాలేదు.

అధ్యక్షుడు మకారియోస్ బిషప్‌హెడ్ క్వార్టర్‌లో పడమటి తీరాన్నున్న పిటిమాకు వెళ్లి వారాంతపు దాడులలో గాయపడిన వారిని చూసి సానుభూతి వ్యక్తంచేసినట్లుకూడా వార్తవచ్చింది. సైప్రస్‌లో యుద్ధవిరమణకు వివిధపక్షాలు అంగీకరించటం 'సైప్రస్ పార్లమెంట్'గా పునర్నిర్మాణం అమెరికా అధ్యక్షుడు జాన్సన్ భావిస్తున్నట్లు విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

శ్రీ జాన్సన్ వారాంతాన్ని టెక్సాస్‌లో గడిపి నిన్న వాషింగ్టన్ తిరిగివచ్చారు. టర్కీ నిన్న వాషింగ్టన్ తిరిగివచ్చారు. టర్కీ తోటే శ్రీ డీన్‌రస్క్, శ్రీ మెక్నమారా ప్రభృతి సలహాదారులతో సమాలోచనలు జరిపారు. అగ్నేయాసియా, సైప్రస్ పరిస్థితులు, ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న ఇతర సమస్యల గురించి వారు చర్చించినట్లు తెలిసింది.

సైప్రస్‌లో యుద్ధవిరమణను అందరూ గట్టిగా పాటించేటట్లు చూడటమూ, సమితి నియమించిన మధ్యవర్తి పరిష్కారప్రయత్నాలు కొనసాగేటట్లు చేయటమే ఇక ఇప్పుడు అమెరికా కర్తవ్యమని ఆ ప్రతినిధి చెప్పారు.

ఈ యుద్ధవిరమణ ఉన్నతస్థాయి సంప్రతింపులకు నాంది కావాలని బ్రిటిష్ ప్రభుత్వం భావిస్తున్నట్లు లండన్లో అభిజ్ఞవర్గాలవారు అన్నారు.

యుద్ధవిరమణ గట్టిగా పాటించబడితే గ్రీసు, టర్కీ ప్రభుత్వాలమధ్య, అవసరమైతే ఉన్నతస్థాయిలో సంప్రతింపులు సాగేటట్లు చేయాలని బ్రిటిష్ ప్రభుత్వం ఆ దుర్దుపడుతున్నదట, ఆ సంప్రతింపులు నాటోమండలి అధ్యర్యానగానీ, ప్రస్తుతం జనీవాలో సైప్రస్‌పై జరుగుతున్న చర్చలలో భాగంగానీ జరగవచ్చునని బ్రిటన్ భావం.

నాటోమండలి ప్రత్యేక సమావేశం నిన్న ఉదయం పారిస్‌లో జరిగింది. అక్కడ గ్రీసు, టర్కీల ప్రతినిధులు ఇద్దరూ కూడా సైప్రస్ పరిస్థితిగురించి 'మృదువైన' మాటలతోనే ప్రకటనలు చేసినట్లు తెలిసింది. గంటా ఇరవై నిమిషాలపేపు జరిగిన ఈ సమావేశంలో వీరి ప్రకటనలు చేసినమీదట ఇతర సభ్యులు ఒకరికి తెలిసిన విషయాలు ఇంకొకరికి చెప్పుకొన్నారట. మొత్తంమీద అందరూ, ఈ తగాదాకు సంబంధించిన వారంతా భద్రతా మండలి నిన్నరాత్రి చేసిన తీర్మానాన్ని తు. చ. తప్పకుండా పాటించాలనే అభిప్రాయం వెల్లడించారట.

గ్రీసు ప్రభుత్వ ఆశాభావం

టర్కీకనుక భద్రతామండలి 'యుద్ధ విరమణ' తీర్మానాన్ని పాటిస్తే, సైప్రస్ సమస్య శాంతియుత పరిష్కారానికి కృషి జరిగే సావకాశం కలదని గ్రీసు ప్రభుత్వ ప్రతినిధి రాత్రి విశ్వాస్‌లో అన్నారు.

(గ్రీసు విదేశాంగమంత్రి, రక్షణమంత్రి ఇద్దరూ కూడా తమకు నికోసియానుంచి అందిన సమాచారాన్నిబట్టి సైప్రస్‌లో అంతా ప్రశాంతంగా వున్నదన్నారు.

మొన్న గ్రీకు విమానాలు సైప్రస్‌పై ఎగిరినప్పుడు కొక్కినా గ్రామంపై దాడి జరిపినవేది అబద్ధమనీ, అక్కడి మందుగుండు నిల్వ ప్రేలటం టర్కీ విమానాల దాడివల్లనే అయివుంటుందనీ, ఈ సందర్భంలో గ్రీసుకు అందజేస్తున్నట్లు టర్కీ ప్రకటించిన ఆధిక్షేపణ తమకింకా అందలేదనీ విదేశాంగ మంత్రి తెలియజేశారు. (అధిక్షేపణ పంపుతున్నట్లు టర్కీ విదేశాంగమంత్రి అంకారాలో వెల్లడించారు.)

రష్యా సహాయం అర్థించిన మాట నిజమే

టర్కీ విమానదాడులు ప్రారంభం కావటంతోటే రష్యా సైనిక సహాయాన్ని తాము అర్థించినమాట నిజమేనని సైప్రస్ ప్రభుత్వ ప్రతినిధి రాత్రి ధృవపరిచారు.

ఐక్య అరబ్బు రిపబ్లిక్కు సిరియాలనుంచి సైనికసహాయంకోరలేదనీ, మామూలుమద్దతు కోరామనీ తెలిపారు.

మన్నోరా ప్రాంతంలో గడచిన మూడు రోజుల పోరాటాలలో 12 మంది గ్రీకు సైప్రట్లు హతులైనారనీ, 18 మంది గాయపడ్డారనీ అన్నారు. టర్కీ విమానాలు భారీగా దాడులు జరిపినా ప్రభుత్వసేనలు ఆ ప్రాంతంలో సాధించిన స్థానాలు వాటి వశంలోనే వున్నవన్నారు.

అరబ్బు నాయకులకు మకారియోస్ విజ్ఞప్తులు

టర్కీ దురాక్రమణను తాళగలిచటంలో 'పలుకుబడిని ఉపయోగించ వలసిందని ట్యునీషియా అధ్యక్షుడు హబీబ్ బోర్గిబాను సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్ కోరినట్లు నిన్న ట్యూనిస్‌లో ప్రకటించబడింది.

అధ్యక్షుడు మకారియోస్ వద్దనుంచి, టర్కీ దురాక్రమణ అనంతరం సైప్రస్ పరిస్థితిపై అధ్యక్షుడు నాసర్‌కు ఒక సందేశం వచ్చినట్లు కైరో రేడియో ప్రకటించింది.

ఐక్య అరబ్బు రిపబ్లిక్‌లోని బాధ్యతగల వర్గాలు, ఈ దురాక్రమణను నిరసించినట్లు కూడా ఆ రేడియో పేర్కొన్నది.

కైరో పత్రికలు సైప్రస్‌పై టర్కీ సైనిక 'సాహస కృత్యాన్ని' తీవ్రంగా విమర్శిస్తూ, సంపాదకీయాలు వ్రాశాయి. టర్కీ విమానాల దాడిని 'పరాకాష్ఠ చర్య'గా అవి నిందించాయి. ముఖ్యంగా నాటో విరుద్ధ దాడులలో ఈ దాడులలో వాడబాన్ని ఆ పత్రికలు గర్హించాయి.

భారతప్రభుత్వ విచారం

టర్కీ విమానాలు సైప్రస్‌లో పెట్టాల

ఉత్తరాదిన వరదముప్పు

పంటల ధ్వంసం

లక్నో, ఆగస్టు 10: ఇటీవల ఉత్తర ప్రదేశ్‌లో ముంచుకొని వచ్చిన వరదలో ఏడుగురు వ్యక్తులు మరణించినట్లు, 18 పశువులు కొట్టుకొని పోయినట్లు పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ రామ్ కుమార్ శాస్త్రి నేడు విధాన సభలో తెలియజేశారు.

వరదదెబ్బతిన్న ప్రాంతాల్లో ప్రజలను సురక్షితప్రాంతాలకు చేర్చటానికి నాటువడవలను, మోటారులాంచీలను ప్రభుత్వం ఏర్పాటుచేసిందని ఆయన చెప్పారు. సహాయ చర్యలకు తక్కువీబుదాలను ప్రభుత్వం యింతవరకు రు 291 వేలను పంపిణీ చేసిందన్నారు.

విపరీతమైన వర్షాలమూలంగా చాలా చోట్ల నీరునిలిచి, ఖరీఫ్‌పంటలు దెబ్బతిన్నాయని కూడా ఆయన చెప్పారు.

బీహార్‌లో 5 గురి మృతి

పాట్నా, ఆగస్టు 10: బీహార్‌లో సంభవించిన వరదలమూలంగా ఆయిదుగురు మరణించినట్లు యింతవరకు అందిన సమాచారాన్నిబట్టి తెలియవచ్చింది.

ఉత్తరబిహార్‌లోని దర్భాంగ, ముజఫర్‌పూర్, చంపారన్, శరన్, సహర్సా పూర్ణియా జిల్లాలకు చెందిన రెండువేల పైచిలుకు గ్రామాల్లో 1900 వరదపుమైళ్ళ ప్రాంతం జలమయమైనందువల్ల పరిస్థితి తీవ్రమైనదని అధికారులు అన్నారు.

బీహార్ రెవిన్యూమంత్రి శ్రీ వీరచంద్ పటేల్, శాసనసభ్యులతో చేసిన ప్రకటనలో యీ వివరాలు పేర్కొన్నారు.

భారత్-పాక్ సంబంధాలతో కాశ్మీర్‌కు నిమిత్తంలేదు

సాదిక్ స్పష్టీకరణ : కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని పునరుద్ఘాటన

శ్రీనగర్, ఆగస్టు 11: భారత్-పాకిస్తాన్ సంబంధాలతో కాశ్మీర్‌కు ఎలాంటి ప్రమేయంలేదనీ, వాటిమధ్య మైత్రికి, ఇరుగుపొరుగు సంబంధాలకు కాశ్మీర్ అంతరాయంగా ఉన్నదనటం వాస్తవానికి విరుద్ధమైన విషయమనీ, కాశ్మీర్ ప్రధాని శ్రీ జి. ఎం. సాదిక్ నిన్న ఇక్కడ జాతీయ మహానభ జిల్లా కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ స్పష్టం చేశారు.

భారతదేశంలో కాశ్మీర్ విలీనం కావటం యథార్థమైన సంగతి అనీ, దీనినిగూర్చి జరిపే చర్చను సత్యదూరమైనదిగాను, అర్థరహితమైనదిగాను భావించవలసి ఉంటుందనీ కూడా ఆయన అన్నారు.

భారత-పాకిస్తాన్ దేశాలమధ్య సంబంధాలు బాగుపడాలని బుద్ధిమంతులంతా కోరుతున్నారని, ఉభయదేశాల ప్రజలు ఒకప్పుడు ఒకే జాతికి చెందినవారై ఉండటమే ఈ భావానికి కారణమనీ శ్రీ సాదిక్ అన్నారు.

ప్రజల రాజకీయమీద, వాణిజ్యంమీద ప్రస్తుతం కల అవరోధాలను తొలంచుకొనడానికి ఉభయదేశాలు ఒప్పందాలు కుదుర్చుకుంటే, భారత అంతర్భాగంగా కాశ్మీర్ అలాంటి చర్యలో తన పాత్రను పూర్తిగా నిర్వహించగలదని కూడా ఆయన చెప్పారు.

పార్టీని పునరుజ్జీవనం చేసేందుకు జాతీయ మహాసభ కొత్తగా తీసుకుంటున్న చర్యలను, తన కార్యకర్తలకు వివరించే నిమిత్తం ఈ వారంలో నిర్వహించనున్న సమావేశాలలో నేటి సమావేశం మొదటిది.

న్యూఢిల్లీ, ఆగస్టు 10: యుద్ధ విరమణ రేఖకు తూర్పు మన భూభాగంలో, నౌషేరా విభాగంలోని ఝూన్‌గర్‌కు రెండు మైళ్ళ పశ్చిమప్రాంతాన ఈ 7వ తేదీన పశువులను మేపుకుంటున్న పౌరులపై సాయుధ రజాకార్లు కాల్పులు జరిపారని నేడు ఇక్కడకు అందిన వార్తలు తెల్పుతున్నాయి.

ఆ సమీపంలోని భారతీయ సైనికులు ఎదురుకాల్పులు జరుపగా ఒక రజాకారు నేలకూలాడనీ, ఈ పోరాటంలో ఒక భారతీయ పౌరుడు కొద్దిగా గాయపడ్డాడనీ కూడా సమాచారం అందింది.

ఆరోజురాత్రే పాకిస్తానీ సైనికులు, యుద్ధ విరమణ రేఖమీదుగా ఝూన్‌గర్‌కు పశ్చిమాన గల భారతీయ చౌకీలపై కాల్పులు జరిపారు. ఈ పోరాటంలో ఒక భారతీయ సైనికుడు కొద్దిగా గాయపడ్డాడు.

ఆఖ్‌నూర్ విభాగంలోని దేవాకు పశ్చిమంగా ఒకచోట గతవారంలో జరిగిన మరొక పోరాటంలో ఇద్దరు పాకిస్తానీలు మరణించినట్లు తెలుస్తోంది. జమ్మూకు సుమారు 16 మైళ్ళు నైరుతి దిక్కున్న రణబీర్‌సింగ్ పూరా ప్రాంతంలోకి అక్రమంగా చొచ్చుకొని వచ్చిన ఒక పాకిస్తానీ పౌరుణ్ణి భారతీయ సైనికులు వధించారు.

ఈలోగా సమితి ప్రధాన సైనిక పరిశీలకుడు జమ్మూ-కాశ్మీర్ ప్రాంతంలో, పాకిస్తాన్ యుద్ధ విరమణ ఒప్పందాన్ని అతిక్రమించినట్లు ఐదు తీర్పులు ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు, హైదరాబాదు

నోటిఫికేషన్ TP/No. 3/64

"డివాలరింగ్ ఎక్విప్‌మెంట్ ప్లాన్ ఇ"కి సంబంధించిన టెండర్లు దాఖలుచేయుటకు ఆఖరుతేదీని యీ ప్రకటనద్వారా 26-8-64 తేదీనుండి 7-9-64 తేదీకి పొడిగించబడినది. ఇతర వివరాలు ఎక్విప్‌మెంట్లకు యీ ప్రకటన వర్తించదు.

పై ఎక్విప్‌మెంట్లకు టెండర్లు, యీ క్రింది సంతకముదారునిచే పైన రెండవ పేజీలో పేర్కొన్న తేదీ మధ్యాహ్నము 3 గంటలవరకు అందుకొనబడి అదేదినము సాయి 4 గంటలకు తెరువబడును.

రెడ్‌హిల్స్, ఇంజనీరింగ్ రిసెప్షన్ సెంటర్, హైదరాబాద్-4. ఫోన్ నెం. 34094.

(సి. సంజీవరావు), సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. మెకానికల్ సర్కిల్, శ్రీశైలం ప్రాజెక్టు.

ప్రశంస....

ఐకమత్యంగా క్రమ శిక్షణతో మెలగాలి

కృష్ణాజిల్లాపర్యటనలో ప్రజలకు బ్రహ్మయ్య ఉద్బోధ

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 7: దేశం వివత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్న నేటి తరుణంలో ప్రజలంతా ఐకమత్యంతోనూ, క్రమశిక్షణతోనూ వ్యవహరించవలసి వున్నదని, భారతదేశాన్ని సస్యశ్యామలంగా తీర్చి దిద్దుకొనేందుకు స్వాతంత్ర్య సంపాదనకు మాదిరిగా ప్రజలు త్యాగాలు చేయవలసి వున్నదని రాష్ట్ర శాసన పరిషత్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య తమ కృష్ణాజిల్లా పర్యటనలో వివిధ గ్రామాలలోను జరిగిన సభలలో మాటలాడుతూ ఉద్బోధించారు.

శ్రీ బ్రహ్మయ్య శాసనపరిషత్ అధ్యక్షులైన ఏకగ్రీవంగా చేస్తున్నందుకు జిల్లాలో అనేక గ్రామాలు ఆయనకు ఘనమైన స్వాగతం ఇచ్చాయి. పేరాలి ప్రజలు, అప్పులు, మిత్రులు అభిమానులు ఆయనను హృదయపూర్వకంగా అభినందించారు.

క్రిందటి నెల 29 వ తేదీన ఆరంభమైన శ్రీ బ్రహ్మయ్యగారి కృష్ణాజిల్లా పర్యటన నేటితో ముగిసింది.

క్రిందటినెల 31 వ తేదీన శ్రీ బ్రహ్మయ్య బందరు నుంచి స్వగ్రామమైన ఘంటసాలకు వెళ్లిన తరుణంలో, దివితాలూకాలోని నిడమోలు, మంత్రిపాలెం, అవురుపూడి, చిముక్కేపి, కారకంపాడు, కూచివూడి సెంటరు, మొవ్వ, కొడాలి, తాడేపల్లి, కొత్తపల్లి, ఘంటసాలపాలెం గ్రామాల ప్రజలు అధ్యక్షుని కారుపై పుష్పమాలలు సమర్పించి, హారతు లిచ్చారు. ఆనందోత్సాహాలతో జయజయధ్వానాలు చేశారు.

స్వగ్రామమైన ఘంటసాలలోని ప్రజల ఉత్సాహం చెప్పడానికి శక్యంకాదు. ఈ గ్రామం పరిసరాలు చేరగానే అబాలగోపాలం స్వాగతమిచ్చి మేళతాళాలతో ఊరేగిస్తూ ఊరుకువెళ్లారు. తిల్లాలోని ప్రముఖులంతా శ్రీ బ్రహ్మయ్యకు వెంట వెళ్లారు. రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ నీలం శిద్దారెడ్డి కూడ వచ్చారు. వచ్చినవారి కందరికీ శ్రీ కొండపల్లి చిట్టెయ్య యింటివద్ద భోజనపు ఏర్పాటు చేశారు. సాయంకాలం పంచాయితీ అధ్యక్షుడు శ్రీ బుల్లియ్యచౌదరి తేనీటివిందు చేశారు.

ఈ గ్రామంలో జరిగిన సన్మాన సభకు రాష్ట్ర సహకార శాఖామంత్రి శ్రీ తోట రామస్వామి అధ్యక్షత వహించారు. వివిధ వర్గాల తరపున స్వాగతపత్రాలను సమర్పించారు. శ్రీయుతులు శిద్దారెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ మండలి వెంకటకృష్ణారావు, పువ్వాడ శేషగిరిరావు, కాకాని నరసింహరావు శ్రీ బ్రహ్మయ్య సేవలను కొనియాడుతూ మాట్లాడారు.

సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ, గ్రామస్థులంతా సమైక్యతతో గ్రామ పురోభివృద్ధికి పాటుబడాలని విజ్ఞప్తిచేశారు. తాను ఏ పదవిలో ఉన్నా రైతులనే పనియాన్ని విస్మరించమని ఆయన తెలిపారు. శ్రీ గొట్టిపాటివెంకటసుబ్బయ్య వందనసమర్పణ చేశారు.

మరునాడు మొవ్వ గ్రామస్థులు శ్రీ బ్రహ్మయ్యకు అపూర్వమైన స్వాగతం ఇచ్చారు.

ఆనంతరం రెండు రోజులపాటు శ్రీ బ్రహ్మయ్య గుడివాడ, కైకలూరు తాలూకాలలో పర్యటించి, నాలుగవ తేదీన కొడాలి చేరగానే, గ్రామస్థులు అపూర్వమైన స్వాగతం ఇచ్చారు. సన్మాన సభకు మొవ్వ పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ మీకల లక్ష్మయ్య అధ్యక్షత వహించారు. కొడాలి హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ కృష్ణారావు, అవగడ్డ పంచాయితీసమితి అధ్యక్షుడు శ్రీ అన్నారెడ్డి సత్యనారాయణ, ఎం. వి. కృష్ణారావు మాట్లాడుతూ గత 44 సంవత్సరాలుగా శ్రీ బ్రహ్మయ్యగారి నిస్వార్థసేవను కొనియాడారు.

శ్రీ బ్రహ్మయ్య మాట్లాడుతూ గ్రామాలలో ఎలాంటి విభేదాలూ కూడదనీ, రాజకీయ విభేదాలను కూడ తగ్గించుకొని గ్రామ—తద్వారా దేశ—అభివృద్ధికి కృషిచేయమని సలహా ఇచ్చారు.

సాయంకాలం కూచివూడిలో పంచాయితీ సమితి, సిద్ధేంద్ర కళాసమితి హోరియంటల్ స్కూల్ ఉపాధ్యాయ బృందం సన్మానం జరిపి, స్వాగతపత్రాలను సమర్పించారు. సిద్ధేంద్ర కళాక్షేత్రం తరపున శ్రీ సత్యం, దార్లపూడి పంచాయితీ అధ్యక్షుడు శ్రీ కోనేరు సత్యనారాయణ శాసన పరిషత్ అధ్యక్షునికి మాలల పట్టాలు ఇచ్చి గౌరవించారు.

శ్రీ బందా కనకలింగేశ్వరరావు స్వాగతం చెప్పుతూ కూచివూడి కళాభివృద్ధికి శ్రీ బ్రహ్మయ్య చేసిన సేవను ఉద్ఘాటించారు. శ్రీ చింతా కృష్ణమూర్తి, శ్రీ వెంపటి సత్యం కూడ మాట్లాడారు.

కూచివూడి కళాక్షేత్రాన్ని ఇంకా ఎంతో అభివృద్ధి చేయవలసి ఉన్నదనీ, ఇందుకు తాము కృషిస్తామనీ శ్రీ బ్రహ్మయ్య చెప్పారు. ఈ సభకు శ్రీ గొట్రెపాటి వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ పిరాస్వామి వందన సమర్పణ చేశారు.

ఇదేరోజున సిద్ధేంద్ర కళాక్షేత్రం నిర్వాహక సంఘం శ్రీ బ్రహ్మయ్య అధ్యక్షతన సమావేశమై ఈ సంఘానికి పదవికి శ్రీ బ్రహ్మయ్య ఇచ్చిన రాజీనామాను ఆమోదించారు. కొత్త అధ్యక్షుడుగా శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి రాఘవేంద్రరావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ బందా కనకలింగేశ్వరరావుగార్లను ఎన్నుకున్నారు.

అధ్యక్షుడుగా శ్రీ బ్రహ్మయ్య చేసిన సేవను పలువురు ప్రస్తుతించారు.

నిన్న సాయంకాలం పామర్రులో శ్రీ బ్రహ్మయ్యకు సన్మానం జరిపారు. డాక్టర్ వి. ఆర్. కె. శర్మ తేనీటివిందు ఇచ్చారు. మేళతాళాలతో పూరేగింపులో శ్రీ బ్రహ్మయ్యను ఊరేగించుకువెళ్లారు.

రాత్రికి ఆయన విజయవాడ చేరారు.

నాగాలాండు శాసనసభ

కోహిమ, ఆగస్టు 10: నాగాలాండు శాసనసభ నేటి ఉదయం సమావేశమై కీ. శే. శ్రీ నెహ్రూ స్మారకార్థం, గౌరవార్థం ఎటువంటి జరపకుండా వాయిదాపడింది.

శ్రీ నెహ్రూకు శ్రద్ధాంజలి సమర్పిస్తూ సభ్యులు 2 నిమిషాలపాటు మౌనంగా నిలబడ్డారు.

శ్రీమతి ఇందిరా గాంధీకి సభవారి సంతాపాన్ని తెలుపవలసిందిగా సభాపతిని అర్థించారు.

తూ. పాక్ లో వరదలు

కొన్ని జిల్లాల్లో గ్రామాలకు గ్రామాలు అంతర్ధానం

ఢాకా, ఆగస్టు 10: తూర్పు పాకిస్తాన్‌లో ముఖ్యమైన నదులన్నీ ప్రమాదస్థాయినిదాటి పొంగుతున్నాయని, ఇందువల్ల ఇటీవలి వరద దెబ్బతిన్న ఆరు జిల్లాలలో ఎక్కువ ప్రాంతాలకు నీరుబెడద ఏర్పడిందని వార్తలు వస్తున్నాయి.

ఈ వరదల మూలంగా 20 లక్షలమంది ప్రజలు నిరాశ్రయులై పోయారట.

రంగ్‌పూర్, కోమిల్లా, సిల్హెట్, ఎలీడ్‌పూర్, పాబ్నా జిల్లాలలో అనేకగ్రామాలు కొట్టుకుపోయాయట్లు తెలుస్తున్నది.

తస్తా, ధాళేశ్వరి, యమునా, సేవా లక్షనదులు ఈ గ్రామాలను కోసివేశాయట.

ఢాకాలోను నారాయన్‌గంజ్‌లోను పల్లపు ప్రాంతాలలో మోకాళ్లలోతు నీళ్లు నిల్చివున్నాయి. ఈ రెండు పట్టణాలమధ్య బస్సులు రాకపోకలు నిల్చిపోయినాయి.

మాన్‌గంజ్, మున్షీగంజ్ పట్టణాలలో గూడ వరదనీరు ప్రవేశించింది.

అయితే ఈ ప్రాంతాలలో ప్రాణనష్టం జరిగినట్లు వార్తలురాలేదు.

అవినీతి నిర్మూలనలో ప్రజల తోడ్పాటు

న్యాయశాఖమంత్రి విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 8: సమాజంలో వున్న పెద్ద అంతరాలు తొలగి ప్రజలుగూడా సంఘంలోని అవినీతిని తొలగించడానికి గట్టి కృషిచేస్తే తప్పక ఈ అవినీతి అనే దురాచారాన్ని అరికట్టడము కష్టమైన కార్యమని, ఈ అవినీతిని నిర్మూలించడానికి ప్రభుత్వాలతో బాటు ప్రజలుగూడా హృదయపూర్వక సహకారము చేయాలని న్యాయశాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్నరాత్రి హైదరాబాద్‌లయన్స్‌క్లబ్‌లో మాట్లాడుతూ చెప్పారు.

శ్రీ నరసింహారావు ఇలా చెప్పారు: "సంఘంలో వున్న పెద్ద అంతరాలను తొలగించాలి. అందుకే మనము శ్రేయోరాజ్యమనే లక్ష్యాన్ని నిర్ణయించుకున్నాము. ఈ వ్యవస్థ స్థాపనకు మనము ఎంతగట్టిగా కృషిచేస్తే అయాన్ని సాధిస్తామో అంత త్వరగా ఈ అవినీతి ఇత్యాది దురాచారాలు సంఘంలో పోతాయి. ఈఅవినీతి నిర్మూలనకు మనమెన్ని యుద్ధతాంగాలు పెట్టినా సంఘములో వుండే దారిద్ర్యము తగ్గాలి. సంఘంలోని దారిద్ర్యమును తగ్గించడానికి సంపదను పెంచుకోవాలి. ప్రజలు గూడా సహకరించి సమాజవ్యవస్థ చక్కగా మారిననాడే ఈ దురాచారాలు పోగలవు! అందుకు మనమందరము గట్టి కృషిచేయాలి.

అధ్యక్షులు శ్రీ డి. బాలకృష్ణమూర్తి స్వాగతముఇచ్చారు. శ్రీ మాచర్ల రామారావు అభినందనలు తెలిపారు.

పార్టీనిధికి సమర్థ సభ్యుల విరాళం

ఆరువేలుమించిన ఆదాయాలపై ఒక శాతం: భోపాల్ సభ నిర్ణయం

భోపాల్, ఆగస్టు 10:

అక్టోబర్ 2 నుంచి నవంబర్ 14 వరకు సభ్యులను చేర్చుకోవటానికి ఉద్ధృతంగా ప్రచారం ప్రారంభించాలనీ, నవంబర్ 14 నుంచి, ఒక మాసం రోజులపాటు బొంబాయిలో కాంగ్రెసు కార్యకర్తలకు శిక్షణ శిబిరాన్ని నిర్వహించాలనీ, ప్రదేశ్ కాంగ్రెసు సంఘాల అధ్యక్షుల, కార్యదర్శుల వార్షిక సమావేశం నిర్ణయించింది.

భువనేశ్వర్ కాంగ్రెస్‌సమావేశాలలో ఆమోదించబడిన కాంగ్రెస్ నియమావళి తాలూకు సవరణను స్వల్పమార్పులతో ఈ సమావేశం ఆమోదించింది.

రెండురోజులపాటు జరిగిన ఈ సమావేశం నిన్న సాయంత్రం ఆఖరైంది.

దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలనుంచి దాదాపు 70 మంది ప్రతినిధులు ఈ సమాశేశానికి హాజరై, సంస్థాగత వ్యవహారాలను గురించి దరల పెరుగుదల ఫలితంగా దేశంలో రుచిస్థించిన పరిస్థితిని గురించి చర్చలు జరిపారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

కాంగ్రెస్ నియమావళి సవరణంకు ఈ సమావేశం ఆమోదించిన స్వల్పమార్పులు: ఏటా ఆరువేల రూపాయలు మించి ఆదాయం వచ్చే సమర్థ సభ్యుడు, ఆ మొత్తంలో ఒక శాతం చొప్పున పార్టీనిధికి చెల్లించాలి. మొదట ఆమోదించబడిన సవరణ (ఏకారం సమర్థ సభ్యులందరూ తమ ఆదాయంలో ఒక శాతాన్ని పార్టీనిధికి చెల్లించవలసి ఉంటే) ఇప్పుడు ఈ సమావేశం దీనికి కొత్త సూచనను కాంగ్రెస్ కార్యవర్గం ఆమోదించవలసి ఉంటుంది. కార్యవర్గం ఆగస్టు 18, 19 తేదీలలో ఢిల్లీలో సమావేశం అవుతున్నది.

పార్టీ కార్యక్రమము, సమస్యలపై గూడా ఈ సమావేశంలో చర్చ జరిగింది.

అధిక ధరలు: రాజకీయ సుస్థిరతకు సవాలు: అశోక్ మెహతా హెచ్చరిక

భారత్ మిషన్ అధ్యక్షుడు శ్రీయుత ఎ. డి. గోర్ (పత్రికాసంఘం) ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతాలు నిన్న మధ్యాహ్నం జరిగిన సమావేశానికి హాజరైనారు.

ధరల సమస్యపై శ్రీ మెహతా ప్రతిపక్షాల నుద్దేశించి మాట్లాడుతూ రోజురోజుకు పెరిగిపోతున్న ఈ ధరలు, స్వల్పాదాయాల వారికి మాత్రమేకాకుండా, దేశం యొక్క, రాజకీయ సుస్థిరతకు, ఆర్థిక సామర్థ్యానికుగూడా ఒక సవాలుగా ఉన్నదన్నారు.

ప్రస్తుత పరిస్థితులలో సమర్థమైన ఆహార విషయాల పాలకవ్యవస్థ కొన్ని ప్రధాన కంట్రోళ్లు అవసరమని ఆయన సూచించారు.

ఈ కంట్రోళ్లు కొంత చిక్కుగా కనిపించినప్పటికీ, అవి లేనందువల్ల ప్రజలు నురింత కష్టనష్టాలకు లోను కావలసి ఉంటుందని శ్రీ మెహతా విశదం చేశారు.

ఆహారకంట్రోలును కొన్నిరంగాల్లో ప్రభుత్వ వ్యాపారము కలిగి సంబంధాలు అవశ్యక మవుతున్నాయనీ, అనుబంధ వ్యాపార కార్యకలాపాలను ఎంతో జాగ్రత్తగా వ్యవహరించవలసి ఉన్నదని ఆయన అన్నారు.

వస్త్రాల విషయంలో ధరలను క్రమబద్ధం చేయటం చట్టబద్ధంగా జరగాలనీ, అవిధంగా కంట్రోలు చేయనట్లయితే ఉత్పత్తిలో కొంత భాగం సరిమించిన రకాలతో పనిచేయవలసి ఉంటుందని శ్రీ అశోక్ మెహతా సూచించారు.

ఓతుబ్ షాహీ గోరీలు

త్వరలో ప్రభుత్వం స్వాధీనం

కర్నూలు, ఆగస్టు 9: హైదరాబాద్‌లోని గోల్కొండ కోట సమీపంలో ఉన్న చారిత్రాత్మకమైన కుతుబ్‌షాహీ గోరీలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలో స్వాధీనం చేసుకుంటుంది.

ప్రక్కప్రక్కగా ఉన్న ఈ ఏడు గోరీలు, యివ్వడు నిజాం ప్రైవేట్ ఎస్టేట్ ఆధీనంలో ఉన్నాయి.

వినోబాకు టైఫాయిడ్

వార్ధాగంజి, ఆగస్టు 10: ఆచార్య వినోబాభావేకు టైఫాయిడ్ జ్వరం వచ్చింది. టెంపరేచరు 99.5 101-5 డిగ్రీల మధ్య తగులుతున్నది.

డా. గజులాండే మరి ఇంకా ఇద్దరు డాక్టర్లు నేటి ఉదయం ఆయన్ను పునార్‌లో పరీక్షచేశారు.

ఆందోళనకు కారణం కన్పించలేదని వారు ప్రకటించారు.

సర్కార్స్ పాలిటెక్నిక్, మచిలీపట్టణం-2.

ఎల్.సి.ఇ., ఎల్.ఎం.ఇ., ఎల్.ఇ.ఇ., ఎల్.ఆర్.ఇ., మొదటి సంవత్సరం పరీక్షలు

గల లొమ్మటి సంవత్సరములందు ఆం. ప్ర. గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలకు సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, రేడియో ఇంజనీరింగ్ శాఖలలో చదువు యిచ్చుచూ, రాష్ట్రమంతటా ఉన్న పాలిటెక్నిక్ ఫలితములందు, ఫస్టుక్లాసులను పొందుచున్న ఈ సంస్థలో ఎల్.సి.ఇ., ఎల్.ఎం.ఇ., ఎల్.ఇ.ఇ., ఎల్.ఆర్.ఇ., మొదటి సంవత్సరపరీక్షలకు ప్రిపియర్ 1965 లో గ్రాడ్యుయేట్‌గా నమోదై యున్నవారికి సివిలు, ఇంజనీర్లు, లెక్చరర్లు ద్వారా ప్రత్యేకమైన కోర్సులు ప్రారంభించబడి మే నెలలోపలనే ప్రిన్సిపాల్ గార్కి వ్రాయండి.

ఎన్. టి. జ్ఞానప్రకాశం, ఎం.ఇ., ఎ.ఎం.ఐ.ఇ.,
ప్రిన్సిపాల్, రిటైర్డు సూపరింటెండింగ్ ఇంజనీర్.



విక్స్ యొక్క క్రొత్త శక్తివంతమైన దగ్గు మందు

మొండి దగ్గును అపుజేయును

అక్కడే పనిచేస్తుంది, ఎక్కడదగ్గు ప్రారంభమౌతుందో—దగ్గు నియంత్రణ కేంద్రములో



మీరు చికాకు మరియు నిద్రాభంగము కలిగించే దగ్గుతో బాధ పడనవసరము లేదు. దగ్గు ఇప్పుడు మీ గొంతులోనే లేదని వైద్య శాస్త్రానికి తెలుసు. అసలు దగ్గు నియంత్రణ కేంద్రము లోపల దగ్గు నియంత్రపరచబడును. గొంతు లోపల చికాకు మరియు ఛాతీలోని కఫము మీ దగ్గు నియంత్రణ కేంద్రమును ఉత్తేజపరచును—మీరు. దగ్గుట ప్రారంభిస్తారు.

దగ్గును ఆపుజేయుటకు, మీ దగ్గు నియంత్రణ కేంద్రమును శాంతపరచుట అవసరము. విక్స్ ఫార్ములా 44 ప్రత్యేకమైన 'దగ్గును శాంతపరచు' పదార్థములు కలిగియున్నది. ఆ పదార్థాలు దగ్గు నియంత్రణ కేంద్రమునకు వెళ్ళి దానిని త్వరగా శాంతపరచడంతో దగ్గు ఆగిపోవును.

అదే సమయములో విక్స్ ఫార్ములా 44లోని శక్తివంతమైన మందులు లోనికి పోయి కఫముతో మూసుకుపోయిన శ్వాస నాళములను తెరచుటకు, బాధాకరమైన ఛాతీలోని కఫమును ఛేదించుటకు, గొంతులోని చికాకులను నివారణ కలిగించుటకు, బాగుగా పనిచేయును.

విక్స్ ఫార్ములా 44 మీకు దగ్గునుండి త్వరగా బాగా నివారణ కలుగజేయును—దగ్గు బాధ లేకుండా రాత్రంతా మీరు హాయిగా నిద్రపోతారు.

మీ ఛాతీలో పని చేయును
విక్స్ ఫార్ములా 44లోని ప్రత్యేకమైన పదార్థములు శ్వాసనళములలో లోతుగా పనిచేసి, బాధాకరమైన ఛాతీలోని కఫమును తేలించును.

మీ గొంతులో పని చేయును
విక్స్ ఫార్ములా 44 దగ్గు పీడిత గొంతునకు తక్షణం నివారణ కలిగిస్తుంది. గొంతుపుండును దూరంచేస్తుంది.

మోతాదు:
పెద్దవారికి: 15 సంవత్సరములు మరియు పైబడినవారికి 1 నుంచి 2 టీ చెంచాలంతా అవసరమును బట్టి ప్రతి మూడు గంటలకు వాడవలెను. ■ పిల్లలకు: 6 నుండి 14 సంవత్సరముల లోపువారికి ½ నుంచి 1 టీ చెంచాలంతా అవసరమును బట్టి ప్రతి మూడుగంటలకు వాడవలెను. చిన్న పిల్లలకు: 6 సంవత్సరముల లోపు వారికి: డాక్టర్ సలహా అవసరము.

విక్స్ ఫార్ములా 44
కాఫ్ మిక్చర్—అక్కడే పనిచేస్తుంది ఎక్కడ దగ్గు ప్రారంభమౌతుందో

ముందు * అంతా
గైడే * చదివాక
"వద్దు" న్నాడు * "భేష్" అన్నాడు
మా నాన్న
ఆ "భేష్" అన్నగైడే
శ్రీ గిరిజా గైడ్స్
"శ్రీ గిరిజా గైడ్స్" 3, 4 5 తరగతులకు ఇంగ్లీషులో సహా అన్ని సబ్జక్టులతో దొరుకుతాయి!
(5-వ తరగతికి తెలుగు, ఉపవాచకము కూడ దొరుకుతుంది)

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1
Acting Editor: P. Sri Ramulu.
Phone: Madras: 22244 & 21747; Hyderabad: 42703.